ప్రజాశక్తి

బుధవారం 28 ఆగస్టు 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

కిడ్నీ వ్యాధి నివారణకు

సమగ్ర చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ డాక్టర్ సృజనకు సిపిఎం నేతల వినతి
- తిరువూరు నియోజకవర్గంలో కిడ్నీ ఆస్పత్రి నిర్మించాలి
- శుద్ధి చేసిన కృష్ణా జలాలను కుళాయిల ద్వారా ఇంటింటికీ అందించాలి

ప్రజాశక్తి - విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లా ఏ.కొండూరు, గంపలగూడెం తదితర మండలాల్లో కిడ్నీ వ్యాధి సమస్య పరిష్కారానికి సమగ్రమైన చర్యలు చేపట్టి, భవిష్యత్ తరాలను రక్షించడంతో పాటు ఆ వ్యాధితో మరణించిన వందలాది కుటుంబాలను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరుతూ కలెక్టర్ డాక్టర్ గుమ్మళ్ల సృజనకు సిపిఎం నేతలు వినతిపత్రం సమర్పించారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన మంగళవారం ఆ పార్టీ నేతలు నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి తండాల్లో కిడ్నీ వ్యాధి విస్తరణ తీవ్రతను వివరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీదేవి, కోట కళ్యాణ్, ఎ.కొండూరు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, మండల నాయకులు పానెం ఆనందరావుతో కూడిన బృందం కలెక్టర్‌ను కలిసింది.

సిపిఎం నేతలు వినతిపత్రంలో పేర్కొన్న అంశాలు

తిరువూరు నియోజకవర్గంలో కిడ్నీ ఆస్పత్రిని నిర్మించాలి. అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే కేటాయించాలి. శుద్ధిచేసిన కష్ణానీటిని కుళాయిల ద్వారా ఇంటింటికీ అందించే ప్రక్రియను వేగవంతం చేయాలి. ప్రభుత్వం అవసరమైన నిధులను వెంటనే కేటాయించాలి. ఈలోగా సమస్య ఉన్న అన్ని గ్రామాలకు ట్యాంకుల ద్వారా ప్రతిరోజూ కష్ణా నీటిని పంపిణీ చేయాలి. నీరు కలుషితం కాకుండా ట్యాంకులను శుభ్రం చేయించాలి. క్రియాటిన్ 2 స్థాయి దాటిన వారందరికీ నెలకు రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలి. క్రియాటిన్ పరీక్ష 104 వాహనం ద్వారా బాధితుల ఇంటి వద్దే చేయించి, రిపోర్టు ఇప్పించాలి. కిడ్నీ బాధితులకు మెరుగైన అన్నిరకాల మందులు ఉచితంగా ఇవ్వాలి. కొత్తగా (గత ఆరు నెలలుగా) డయాలసిస్ చేయించుకుంటున్న వారికి పెన్షన్ ఇవ్వడంలేదు. వారికి బకాయిలతో సహా ఇప్పించాలి. డయాలసిస్ సెంటర్ మారినా, వెంటనే ఆటోమేటిక్‌గా పెన్షన్ కొనసాగించాలి. డయాలసిస్ పెషేంట్లకు ఇస్తున్న పెన్షన్ రూ.20 వేలకు పెంచాలి. కిడ్నీవ్యాధితో చనిపోయిన వారి కుటుంబాలకు ఎకరం (ప్రభుత్వ/అటవీ) భూమి, రూ.5 లక్షలు పరిహారం, మట్టి ఖర్చులకు రూ.25వేలు ఇవ్వాలి. ఇప్పటికే వివిధ సందర్భాల్లో మతుల కుటుంబాలకు అధికారులు ఇచ్చిన (మిగతా 2లో)

కలెక్టర్ సృజనకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు సిహెచ్.బాబూరావు, డివి.కృష్ణ, కె.శ్రీదేవి, కోట కళ్యాణ్, జెట్టి వెంకటేశ్వరరావు, పానెం ఆనందరావు

అన్ని చర్యలూ తీసుకుంటాం : కలెక్టర్ హామీ

సిపిఎం నేతల వినతిపత్రంపై కలెక్టర్ డాక్టర్ జి.సృజన స్పందిస్తూ... సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని, సంబంధిత యంత్రాంగంతోనూ, ప్రభుత్వంతోనూ చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్వయంగా తాను కిడ్నీ ప్రభావిత గ్రామాల్లో పర్యటిస్తానని, ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. సాధ్యమైన మేరకు కిడ్నీ రోగులకు న్యాయం చేస్తానన్నారు. కృష్ణా నీటిని కిడ్నీ ప్రభావిత గ్రామాలకు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

భారీ అజెండా

నేడు విఎంసి కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 10.30 గంటలకు నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మీ అధ్యక్షతన జరగనుంది. గత నెల 10న జరిగిన కౌన్సిల్ సమావేశం... నెలన్నర తరువాత మళ్లీ ఇప్పుడు జరుగుతుంది. నిబంధనల ప్రకారం ప్రతి మూడు మాసాలకొకసారి కౌన్సిల్ సమావేశం నిర్వహించాల్సి ఉంది. అయితే ఎన్నికల కారణంగా ఐదు మాసాల తరువాత జరిగిన గత కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఇప్పుడు మళ్లీ నిర్వహిస్తున్న సమావేశానికి 122 ప్రతిపాదనలతో రూపుదిద్దుకున్న ప్రధాన అజెండాతోపాటు 20 ప్రశ్నలతో కూడిన ప్రశ్నోత్తరాల అజెండా సిద్ధమైంది. సాధారణంగా మూడు నాలుగు ప్రశ్నలకు సంబంధించిన చర్చతో ప్రశ్నోత్తరాల సమయం పూర్తవుతుంది. ప్రధాన అజెండాతోపాటు ప్రశ్నోత్తరాలపై ఎంత వరకు సమగ్రంగా చర్చ జరుగుతుంది...ప్రజా సమస్యల పరిష్కార దిశగా ఏ మేరకు తీర్మానాలు జరుగుతాయి, గత మూడేళ్ల కాలంలో ఇప్పటి వరకు చేసిన తీర్మానాల పరిష్కారం ఎంత వరకు వచ్చింది, వాటి వలన నగరానికి, ప్రజలకు జరిగిన మేలు ఏమిటనే దిశగా కూడా చర్చ సాగుతోంది. నగరంలో అనేక సమస్యలు నేటికీ ఎదురు చూస్తున్నాయి. మంచినీరు, యుజిడి వ్యవస్థ, విషజ్వరాలు, ఆగిపోయిన వివిధ అభివృద్ధి పనులు, రహదారులు, డ్రైనేజీల మరమ్మతు పనులపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. ఆగిపోయిన స్ట్రామ్ వాటర్ డ్రైయినేజీ పథకం

పనులు మళ్లీ ప్రారంభం అవుతుందా లేదా అన్నది కౌన్సిల్ ద్వారా తెలుసుకునే ప్రయత్నంలో ప్రజలు ఉన్నారు. పారిశుధ్య కార్మికుల హెల్త్ అలవెన్స్, హాకర్లకు గుర్తింపుకార్డుల మంజూరు, నిర్మాణాలు పూర్తయినా కేటాయింపులు జరగని టిడ్కో గృహాలు వంటి అంశాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు సెంట్లు నివాస స్థలం కేటాయించి, ఇళ్ల నిర్మాణం చేపట్టి ఇస్తామన్న దానిపై సభ్యులు చర్చించి, తీర్మానం చేసి ప్రభుత్వానికి ఏ మేరకు పంపుతారో చూడాలి. మున్సిపల్ స్టేడియాలు ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో చిక్కుకొని, వారికి లాభాలు చేకూర్చే విధంగా తయారైన అంశాలపైనా చర్చించాల్సి ఉంది. నూతనంగా నిర్మిస్తున్న విఎంసి ప్రధాన కార్యాలయం పనులు, సదరు కాంట్రాక్టర్ తీరుపై చర్చకు అవకాశం ఇస్తారో లేదోనని సభ్యులు ఎదురుచూస్తున్నారు. యుజిడి వ్యవస్థలో పనిచేస్తున్న కార్మికులకు ఇవ్వాల్సిన యూనిఫారమ్, ఇతర సేఫ్టీ పరికరాలపై కూడా చర్చ జరగాల్సి ఉంది. అధ్వానంగా తయారైన యుజిడి వ్యవస్థపై ప్రతి (మిగతా 2లో)

నేడు విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ

ప్రజాశక్తి - విజయవాడ

విద్యుత్ ఉద్యమ అమరవీరుల సంస్మరణ సభ బుధవారం ఉదయం 10.30 గంటలకు గవర్నరుపేట రాఘవయ్య పార్క్ సమీపంలోని బాలోత్సవ భవనం 2వ అంతస్థు (ఎంబి విజ్ఞాన కేంద్రం పక్కన)లో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకులు పాల్గొంటారు.

31లోగా ఆటో రిక్షాలకు పోలీసు నెంబరింగ్

ప్రజాశక్తి - విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు సూచనల మేరకు విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గింపులో భాగంగా పరిమితికి మించి తిరుగుతున్న ఆటోరిక్షాలను గుర్తించేందుకు, సదరు ఆటో రిక్షాలకు పోలీసు నెంబరింగ్ ఇచ్చేందుకు పోలీసు అధికారలు నిర్ణయించార. పోలీసు నెంబర్ కోసం ఈనెల 31వ తేదీ ఆఖరు తేదిగా నిర్ణయించారు. ఆటో రిక్షాల యజమానులు ఆటోరిక్షాల రికార్డులు, ఆధార్ కార్డు తప్పని సరిగా కలిగి ఉండాలని సూచించారు.

బంగారమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్, చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు

సిపిఎం నేత బోయి సత్యబాబుకు మాతృ వియోగం

వార్త మెయిన్‌లో

ఆ భూములపై మళ్లీ నిషేధం

- కృష్ణాజిల్లాలో 18,383 ఎకరాల షరతులగల పట్టా భూములు
- మార్టిగేజ్, పంట రుణాలు నిలిపివేసిన బ్యాంకులు
- 11,825 మంది రైతులపై ప్రభావం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా 22 ఏ (1) షరతులగల పట్టా భూముల రిజిస్ట్రేషన్‌లను మూడు నెలల పాటు నిలిపివేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతులపాలిట శాపంగా మారింది. ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు రెండేళ్లుగా అందుతున్న పంట, మార్టిగేజ్ రుణాల మంజూరును బ్యాంకులు నిలిపివేశాయి. పంట సాగుకోసం ఈ భూముల రైతులు ప్రయివేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో కృష్ణాజిల్లాలోని 11,825 మంది రైతులపై దీని ప్రభావం పడుతోంది.

1954కు పూర్వం ప్రభుత్వం కొన్ని షరతులతో పంపిణీ చేసిన భూములను 2016లో ప్రభుత్వం 22 ఏ (1) కింద నిషేధిత జాబితాలో చేర్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ జాబితాలో 25 వేల ఎకరాలు

చేరాయి. వీటిలో అధికంగా కృష్ణాజిల్లాలోని నాలుగు మండలాల్లో 18,383 ఎకరాలున్నాయి. సంబంధిత రైతులు ఆందోళనలు, వినతులతో ఈ భూములను నిషేధిత జాబితా నుండి తొలగిస్తూ 2022 అక్టోబర్ 7వ తేదీన అప్పటి వైసిపి ప్రభుత్వం జిఒ నెంబరు 667ను విడుదల చేసింది. దీంతో ఈ భూముల విలువ పెరిగింది. కోడూరు, నాగాయలంక మండలాల్లోని కొందరు రైతులు తమ వ్యవసాయ భూములను కుటుంబాల ఆర్థిక అవసపరాలకు విక్రయించుకుని కొన్న వారి పేరుతో రిజిస్ట్రేషన్‌లు చేశారు. మరోపక్క ప్రభుత్వ నిషేధం లేకపోవడంతో ఈ భూములకు పంట, మార్టిగేజ్ రుణాలను బ్యాంకులు మంజూరు చేశాయి. తాజాగా రిజిస్ట్రేషన్‌లు, కొనుగోళ్లు నిలిచిపోవడంతో లక్షలాది రూపాయలు వెచ్చించి భూములు కొనుగోలు చేసిన వారు ఆందోళనకు గురవుతున్నారు.

మూడు నెలల్లో పరిష్కరిస్తారా?

22 (ఏ)లో జాబితా నుంచి భూములను తొలగించే క్రమంలో గత ప్రభుత్వం అక్రమాలకు పాల్పడిందనే కారణంతో టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వాటిపై తిరిగి నిషేధం విధించింది. ఈ నెల నుండి నిషేధాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. ఉత్తర్వుల్లో మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆసక్తిగల భూములుగా (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

కిడ్నీ వ్యాధి నివారణకు సమగ్ర చర్యలు తీసుకోవాలి

హామీలను అమలు చేయించాలి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి కార్పొరేషన్ల నిధులను కూడా వినియోగించాలి. వ్యాధిగ్రస్తులందరికీ గతంలో ఇచ్చినట్లుగా పౌష్టికాహారం అందించాలి. అవసరమైన కిడ్నీ బాధితులకు వీల్‌చైర్లు ఇప్పించాలి. పూర్తిగా మంచానికి పరిమితమైన బాధితులకు ప్రత్యేక నెలవారీ పెన్షన్ పథకం ద్వారా రూ.15 వేలు ఇప్పించాలి. ఈ ప్రాంతంలో కిడ్నీ సమస్యపై నిపుణుల బందం ద్వారా సమగ్ర అధ్యయనం చేయించి, అవసరమైన చర్యలు చేపట్టాలి. వ్యాధి విస్తరణను కట్టడి చేయాలి. ఏకొండూరు, తిరువూరు, జగ్గయ్యపేట, నూజివీడు డయాలసిస్ సెంటర్లలో నెఫ్రాలజిస్ట్ వారానికి ఒకరోజు ఉండేలా చూడాలి. ఉండే తేదీలు, సమయాలు ప్రకటించాలి. కిడ్నీ బాధితులు ఎక్కవమంది ఉన్న గ్రామాలను గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేసేటట్లు చూడాలి. ఇప్పటి వరకు కిడ్నీవ్యాధిగ్రస్తులకు చేస్తున్న సహాయ చర్యలను కలెక్టర్ సమీక్షించి పటిష్టమైన చర్యలు చేపట్టాలి. అనేకమంది కిడ్నీవ్యాధిగ్రస్తులు గ్రామాలలో/ఏరియాలలో భయంతోనూ, ఆర్థిక ఇబ్బందుల రీత్యా పరీక్షలు, డయాలసిస్ చేయించుకోవడం లేదు. వారందరినీ వైద్య బందాలు కలిసి ధైర్యం నింపాలి. వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించాలి. విషజ్వరాల నుండి కాపాడేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. కలెక్టర్ దీనిపై వెంటనే సమీక్షించాలి. స్వచ్ఛభారత్ పథకం క్రింద ఏ.కొండూరు తండా ప్రజలకు మరుగుదొడ్లు ఇచ్చినట్లు చూపారు. కానీ ప్రజలకు ఇవ్వలేదు. వెంటనే వాటిని మంజూరు చేయించాలి.

ఈ సందర్భంగా సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ ఎ.కొండూరు, గంపలగూడెం, తిరువూరు, విసన్నపేట, మైలవరం తదితర మండలాల్లోని గిరిజనులు, దళితులు, బిసిలు, ఇతర పేదలు కిడ్నీ వ్యాధి బారిన పడుతున్నారని వివరించారు. అందువల్ల ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం నిపుణులతో లోతైన అధ్యయనం చేయించి, సమగ్ర చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటి వరకు ప్రభుత్వం తీసుకున్న అరకొర చర్యలతో కిడ్నీ వ్యాధి తగ్గలేదన్నారు. నూతన తరాలకు చాపకింద నీరులా విస్తరిస్తోందన్నారు. వ్యాధి బారిన పడి ఇప్పటికి కేవలం ఎ.కొండూరు మండలంలోనే 300 మందికిపైగా మృత్యువాత పడ్డారన్నారు. ఈ ఏడాదిలోనే జిల్లావ్యాప్తంగా 65 మంది మృత్యువాతపడ్డారని, గత పదేళ్లలో 500 మంది వరకు చనిపోయారని పేర్కొన్నారు. ఈ వారం పదిరోజుల్లోనే ఆరేడుగురు చనిపోయారని పేర్కొన్నారు. ఆదివారం ఒక్క రోజులోనే కిడ్నీ వ్యాధితో ఇద్దరు చనిపోయారని అన్నారు. 2 వేల మందికిపైగా రోగులు ఒక్కొక్కరు లక్షలాది రూపాయలు అప్పులు చేసి, ఉన్న కొద్దిపాటి భూములు, ఇళ్లు అమ్ముకుంటూ వైద్యం చేయించుకుంటున్నారని అన్నారు. కిడ్నీ బాధిత మరణాలు ఈ ప్రాంతాల్లో రోజు నిత్యకృత్యమయ్యాయని పేర్కొన్నారు. అనేక గ్రామాల్లో ప్రతి ఇంట్లో ఒకరిద్దరు కిడ్నీ బాధితులున్నారని అన్నారు. సిపిఎం ఈ సమస్యపై 2017 నుంచి లోతైన అధ్యయనం చేసి, వివిధ రూపాల్లో ఆందోళనా, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని వివరించారు. ఈదశలో వ్యాధిని అరికట్టటానికి ప్రభుత్వం వెంటనే సమగ్రమైన పలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

భారీ అజెండా

సమావేశంలో చర్చ జరగడం తప్ప, ఆచరణలో ఏ విధమైన పురోగతి లేదని సభ్యులు బహాటంగానే అభిప్రాయపడుతున్నారు. వీటిపై కౌన్సిల్ అజెండాలోకి కూడా ప్రతిపాదనను తీసుకొచ్చారు. రహదారులపై విచ్చలవిడిగా తిరుగుతూ వాహనదారులకు ఇబ్బందిగా తయారైన పశువుల నియంత్రణకు ఎంతవరకు విఎంసి చర్య తీసుకుందోనని సభ్యులు ప్రశ్నిస్తున్నారు. మరీ ముఖ్యంగా వీధుల్లో బెడదగా ఉన్న వీధి కుక్కల నియంత్రణకు విఎంసి అధికారులు పూర్తిగా విస్మరించారనే విమర్శ లేకపోలేదు. వీధి విక్రయదారుల సంక్షేమం దృష్ట్యా వారికి గుర్తింపుకార్డులు మంజూరు అంశంతోపాటు వారికి అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించాలని, ఎపి టిడ్కో, ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం ద్వారా నగరంలో నివాస గృహాలు లేని పేద లబ్ధిదారులకు నివాస గృహాలు కేటాయింపులు జరగలేదు. అయితే నివాస గృహాలు కేటాయించకుండానే బ్యాంక్ రుణాలు చెల్లించాలని లబ్ధిదారులకు బ్యాంక్‌ల నుంచి నోటీసులు రావడంతో వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. నేటికీ ఆయా డివిజన్లలో అర్హులైన అనేక మంది సామాజిక పింఛన్‌దారులు దరఖాస్తులు చేసుకొని పింఛన్ల కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీ ఏళ్లు గడుస్తున్నా ఫలితం ఉండటం లేదు. మురికివాడల్లో పేరుకుపోతున్న పారిశుధ్యం, కార్మికుల కొరత, ఇబ్బందులు తదితర అంశాలపై కూడా చర్చ జరగాల్సి ఉంది. అవుట్‌ఫాల్ డ్రైన్లలో పూర్తి స్థాయిలో శిల్టు తొలగించకపోవడంతో వర్షాకాలంలో డ్రైన్లలోని నీరు రహదారులపై ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. ఈ సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో సమగ్ర చర్చ జరుగుతుందో లేదో చూడాలి.

గంజాయి, మత్తు పదార్థాలపై నిఘా

అధికారులకు కలెక్టర్ డాక్టర్ సృజన ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : సమాజ శ్రేయస్సును దష్టిలో పెట్టుకుని మాదక ద్రవ్యాల వినియోగంపై గట్టి నిఘా పెట్టాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ జి. సృజన సంబందిత అధికారులను ఆదేశించారు. 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, దుష్ప్రభావాలపై మంగళవారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ జి.సృజన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.

నేడు 'గోరువెచ్చని సూరీడు' కవితా సంపుటి ఆవిష్కరణ

ప్రజాశక్తి - అవనిగడ్డ : ప్రముఖ పాత్రికేయుడు, కవి జి.సూర్యనారాయణ రచించిన "గోరువెచ్చని సూరీడు" తొలి కవితా సంపుటిని ఈ నెల 28వ తేదీ ఉదయం 10గంటలకు అవనిగడ్డ –గాంధీ క్షేత్రంలో ఆవిష్కరిస్తున్నట్లు కవి, దివిసీమ సాహితీ సమితి ప్రతినిధి డా.గుడిసేవ విష్ణు ప్రసాద్ తెలిపారు. దివి సీమ సాహితీ సమితి, అవనిగడ్డ ప్రెస్ క్లబ్, దివి జర్నలిస్ట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ కారక్రమంలో ఎమ్మెల్యే డా.మండలి బుద్ధ ప్రసాద్, కాశీ కవి డా.పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, కార్యదర్శి డా.జీవీ పూర్ణ చంద్ పాల్గొంటారు.

పబ్లిక్ నోటీసు

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE::NANDIGAMA.
O.P.No.2/2024.
(Succession)

BETWEEN:
Jujjavarapu Prameela. .... PETITIONER.
And
NIL ..... RESPONDENTS.

పై నంబరులో శ్రీమతి జుజ్జవరపు ప్రమీల (పిటీషనర్) తన భర్త గారైన ఆనందశేఖర్ గారి తాలుకు ప్రావిడెంట్ ఫండ్ మొత్తమును వారి తదనంతరము భార్యయైన తనకు మంజూరు చేసి తనకు యిప్పించగలందులకు తన పేర సక్సెషన్ సర్టిఫికెట్టు పొందుట కొరకు పిటీషన్ దాఖలు చేసినందున, సదరు సక్సెషన్ సర్టిఫికెట్టు శ్రీమతి జుజ్జవరపు ప్రమీల (పిటీషనర్) పేర మంజూరు చేయుటకు ఎవ్వరికైనను ఎట్టి అభ్యంతరములు యున్ననూ ది.6.9.2024వ తేదీన ప్రత్యక్షముగా గానీ, ప్లీడరు ద్వారా గానీ సదరు అభ్యంతరములు తెలుపగలరనియూ, పై చెప్పబడ్డ దినమందు ఎట్టి అభ్యంతరములు ఎవ్వరు తెలుపని యెడల ఆనందశేఖర్ గారి తాలుకు ప్రావిడెంట్ ఫండ్ మొత్తమునకు శ్రీమతి జుజ్జవరపు ప్రమీల (పిటీషనర్) గారి పేర సదరు మొత్తమును పొందుటకుగాను సక్సెషన్ సర్టిఫికెట్టును మంజూరు చేయబడునని మీ పరోక్షమందు ఆ వాజ్యమును విమర్శచేసి తీర్మానించటమగునని మీరు తెల్సుకోవలసినది.

వాయిదా 6.9.2024

T.V.MARKANDESWARA RAO
T.V.V.S.SARMA,
ADVOCATES, NANDIGAMA

మహారాజశ్రీ మొవ్వ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
ఓ.ఎస్.నంబర్.155/2022

జోగి సాయి ప్రసాద్ ..... వాది
ఎదిరి
మురారి వెంకటరత్నం & 4 ఇతరులు ... ప్రతివాదిటు

ఉప్పలపు నాగలక్ష్మి భర్త: వెంకట ధర్మారావు
కాజా గ్రామం మొవ్వ మండలం కృష్ణా జిల్లా,
ఆంధ్ర ప్రదేశ్. **(ప్రతివాది నెంబరు-4)**

అయిన మీకు మీ తండ్రి గారు ప్రాంసరీ నోటు బాకీ చెల్లించనందున ఆయన ఇంటెస్టేట్ గా మరణించి నందున, ఆయన వారసులు అయిన మీపై వాది మీపై దావా దాఖలు చేయగా మీ సమన్ల నోటీసులునిమిత్తం ఎన్నిసార్లు నోటీసు జారీ చేసినను మీరు మీ గ్రామంలో ఉండి కూడా కాలయాపన చేయి చున్నందున సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా అనగా పేపర్ పబ్లికేషన్ ద్వారా సమన్లు జారిచేయుటకు శ్రీ కోర్ట్ వారు ది. 24-09-2024 వ తేదీ కి వాయిదా వేసినారు. ఆ రోజు పగలు 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా కానీ లేదా వకీల్ ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియడలశ్రీ కోర్ట్ వారు విచారించి మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియపరచటమైనది.

వాయిదా తేదీ : 24-09-2024.
(శ్రీ కోర్టు వారిఉత్తర్వులతో)

మొవ్వ,
ది 28-08-2024.

ఇట్లు,
బడే వెంకట శేషగిరిరావు
వాది తరపు అడ్వకేట్, మొవ్వ.
సెల్ నెం :7396364622, 9441533364

CHANGE OF NAME

I, Narendra Solanki(old name) Resident of D.No.11-6-1 Abdul Azeem Street, One Town, Vijayawada,NTR District,Andhra Pradesh-520001. My Name has been changed to **Narendra Lakeraj Jain (New name)** .Hereafter my name is known as **Narendra Lakeraj Jain.**

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వేముల గోపి** S/o: వెంకటేశ్వర్లు, **వయస్సు:** 44సం||లు, **నివాసం :** ఇ.నెం.28-138, నందిగామ నగర పంచాయితీ, నందిగామ మండలం, యన్‌టిఆర్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, యన్‌టిఆర్ జిల్లా,నందిగామ రిజిస్ట్రారు వారి యిలాకా నందిగామ మండలం, నందిగామ నగర పంచాయితీ ఏరియాలోని, నందిగామ తాలూకా,**డాక్యుమెంట్ నెం.10603/2024,** ఆర్.యస్. నెం. 528/1 రు దాఖలా దస్తావేజు నాకు హక్కు గల య.0.04 శెంట్లు (లేక) 193.6చ||గ|| లు స్థలమునకు హద్దులు : **తూర్పు :** రోడ్డు, **దక్షిణము :** వెంకటేశ్వర్లు గారి స్థలము, **పడమర:** గుంజి చిన్న వెంకటపతి గారి స్థలము, **ఉత్తరము :** చింతల నరసింహారావుగారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

కోర్టు ప్రకటన

మహారాజ శ్రీ విజయవాడ 14వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో G.W.O.P నెం: 55/2024
బిట్వీన్ :-
1.పిళ్ళా బాల సుబ్రమణ్యస్వామి మణికంఠ
2.పిళ్ళా శశిభూషణ్ (పిటీషనర్స్ 1,2 మైనర్లు అయి నందున వారి తరపున గార్డియన్ గా వారి తల్లి గారు) పిళ్ళా ఆదిలక్ష్మి భర్త లేటు దుర్గారావు, హిందువు, నివాసం డోర్ నెం:4-1/3-12, బంగారయ్య కొట్టు వీది, వాగుసెంటర్, విజయవాడ ....పిటీషనర్
మరియు
నిల్ ....రెస్పాండెంట్స్

పై నెంబరు G.W.O.P లో పిటీషనర్స్ మైనర్లు అగుట చేత, వారి తల్లి గారైన పిళ్లా ఆదిలక్ష్మి గారిని గార్డియన్ గా కోర్టు వారు G.W.O.P లో నాచురల్ గార్డియన్ గా అనుమతి ఇవ్వవలసినది గాను, ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని అమ్మ కొనుటకు అనుమతి కోరుచు పిటీషన్ దాఖలు చేసినారు. కనుక పై విధముగా చేయుట ఏవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది.24-09-2024 వ తేదిన ఉదయం గం|| 10.30ని||లకు హాజరై తమకు గల ఆక్షేపణలు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ తెలుపు కొనవలెను. లేని యెడల శ్రీ కోర్టువారు తదుపరి ఉత్తర్వులు జారీ చేయగలరని తెలియజేయడమైనది.

షెడ్యూలు:-యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా కొత్తపేట, విజయవాడ గురవయ్య వీధిలో గల డోర్ నెం: 942-30, రెవిన్యూ వార్డునెం:1, బ్లాక్ నెం:9, యన్.టి.యస్ నెం: 401మరియు 402, పాత మున్సిపల్ వార్డు నెం: 2/5, ప్రస్తుత వార్డు నెం:9,న్యూ అసెస్‌మెంట్ నెం:1073010153, గల గ్రౌండ్ ఫ్లోరు, ఫస్టు ఫ్లోరు, ఆర్.సి.సి, ఎ.సి.సి లతో కలిసి 43.6 చ.గ. లలోగల ఇలు క్లు హద్దులు:- తూర్పు: కె.టి రోడ్డు అనే మున్సిపల్ రోడ్డు,దక్షిణం:తెలుగుంట్ల మాణిక్యమోహన్ గారి ఆస్తి, పడమర : తెలుగుంట్ల అంజనేయ శ్రీనాగ వెంకట అరుణ కుమార్ గారి అస్తి,ఉత్తరం: ఉత్తరం: పైలాగురవయ్య వీధి అనే మున్సిపల్ రోడ్డు

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 24-09-2024

ఇట్లు:- కె.నరసింహామూర్తి,
పి. కనక సింహాచేలం
పిటీషనర్ల తరపు న్యాయవాదులు
విజయవాడ.ఫోన్: 9849221117

ఆ భూములపై మళ్లీ నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొంది. ప్రభుత్వాలు ఆసక్తికి గల కారణాలను మాత్రం ఉత్వర్వుల్లో వివరించలేదు. ఈ నేపథ్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి మూడు నెలల్లో భూ సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం చెప్పిన మాటలు ఏ మేరకు ఆచరణకు నోచుకుంటాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ ఉత్తర్వులు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. దీనిపై స్పష్టత ఇవ్వాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

నిలిచిన బ్యాంకు రుణాలు
ప్రయివేటు వ్యాపారులే దిక్కు ?

ఖరీఫ్ సాగు ముమ్మరంగా సాగుతోంది. పంటల సాగుకు భారీగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరి పంటకు ఎకరాకు రూ.40 వేలు పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. తాజాగా ఈ భూములను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చింది. అప్పులేనిదే వ్యవసాయం ముందుకు కదలని పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో తక్కువ వడ్డీకి లభించే బ్యాంకు రుణాలు రైతులకు ఒకింత ఊరటనిస్తున్నాయి. అయితే తాజాగా ప్రభుత్వ తీసుకున్న నిర్ణయంతో ఈ భూముల రైతులకు బ్యాంకులు రుణాలను నిలిపివేశాయి. ఇందుకు ఉదాహరణగా పరిశీలిస్తే... కోడూరు మండలం మాచవరం పంచాయతీ పరిధిలోని సనకా నాగరాజు, కోసూరు చిన వీరభద్రుడు, విశ్వనాధపల్లికి చెందిన చందు రామ్మోహనరావు విశ్వనాధపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రైతు నేస్తం పథకం కింద రుణాలకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ రుణాలను తీసుకోవడానికి వీలుగా బ్యాంకుల్లో గతంలో తీసుకున్న పంట రుణాలను తిరిగి చెల్లించారు. ఈ నేపథ్యంలో రైతు నేస్తం రుణ మంజూరు ప్రక్రియ కొనసాగుతుండగానే షరతులగల పట్టా భూములపై ప్రభుత్వం నిషేధం విధించడంతో రుణాలు మంజూరును బ్యాంకులు నిలిపివేశాయి. జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రయివేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని పంటల సాగుకు రైతులు పెట్టబడి పెట్టాల్సి వస్తోంది.

నిషేధిత జాబితాలో చేర్చిన షరతులు గల పట్టా భూముల వివరాలు

మండలం	రైతులు	సర్వే నంబర్లు	విస్తీర్ణం (ఎకరాల్లో)
కోడూరు	6,947	6,947	9,593.65
నాగాయలంక	3,172	3,754	6,196.32
మచిలీపట్నం	0,647	0,388	1,486.46
నందివాడ	1,248	0,736	1,106.65
మొత్తం	12,014	11,825	18,383.08

SRK INSTITUTE OF TECHNOLOGY
AUTONOMOUS
Approved by AICTE & Affiliated to JNTU Kakinada - ISO 9001:2015 Certified Institution
Enikepadu - Vijayawada - 521108. Ph: 2843839. Email: srktech@gmail.com web: www.srkit.in

SPOT Admissions 2024-25 B.Tech I Year, B.Tech (LE)
Spot Admissions for EAPCET -2024 & ECET-2024 vacancies will be filled in the following college on 29-08-2024 at 9.30 AM onwards as per guidelines issued by the convener.

SRK INSTITUTE OF TECHNOLOGY
AUTONOMOUS - Approved by AICTE, Affiliated to JNTU, Kakinada, E-mail: srktech@gmail.com

VIJAYA INSTITUTE OF TECHNOLOGY FOR WOMEN
Approved by AICTE, Affiliated to JNTU, Kakinada, E-mail: vijayatechfw@gmail.com

The Interested candidates, not Joined any where may approach the Principals with all Original Certificate with Tuition fee. Admissions are made as per APSCHE Guidelines. Sd/- Secretary

Dhanekula Institute
OF ENGINEERING AND TECHNOLOGY
(AUTONOMOUS)
(Approved by AICTE, Affiliated to JNTU Kakinada)
NBA (ME, ECE, CSE & EEE) Accredited & An ISO 9001-2015 Certified
Ganguru, Vijayawada – 521 139 Ph.No. 8333924842/43, 9441037088
website : www.diet.ac.in, EAMCET Code: DHAN

Spot Admissions
Vacant seats in Second year B.Tech Lateral Entry in CIV, EEE, MEC, ECE, EII, CSE, CSM and IT arising out of not reporting/dropout/unfilled & unfilled Cat.- B seats have to be filled up by the college as per guidelines of APSCHE.
Interested candidates are informed to report in the office by 9.00 AM on 29.08.2024 along with necessary original certificates (10th Marks & Diploma PC, TC, 6th to Diploma certificates, ECET Rank Card & Hall ticket.
Date : 27-08-2024 Sd/. Principal

AMRITA SAI INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY
(AUTONOMOUS)
Approved by AICTE, New Delhi
Permanently Affiliated to JNTU Kakinada, SBTET AP
Amrita Sai Nagar, Paritala, Kanchikacherla (MD), NTR (Dt.)
Web: www.amritasai.org.in; Mail: asist@amritasai.org.in
Toll Free 1800 1212 369, 9948230222, 9490797539

ECET-2024 Spot Admissions - B Tech (Lateral Entry)
There are few vacancies for Institutional Spot Admissions for the year 2024-25.
Candidates who have not taken admission so far and desirous for admission in CIVIL, EEE, MECH, ECE, EVT, ECA, CSE, CSD, CSM, CIC, CBA courses, have to attend the institutional spot admissions at 10:00 AM on 03/09/2024 i.e, Monday at the college premises with all the original certificates. The seats will be allotted as per the norms of the Convener A.P-ECET-2024 (Admissions). Candidates admitted under spot admission are not eligible for Tuition Fee Reimbursement.
Date: 26/08/2024 Sd/- Secretary & Correspondent

ఫొటోల బాధ్యతపై ఉపాధ్యాయుల వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఉపాధ్యాయులకు బోధనేతర పనులు రద్దుచేసి బోధనకు మాత్రమే పరిమితం చేయాలని ప్రత్యేకించి మరుగుదొడ్ల ఫోటోల బాధ్యత నుండి తొలగించాలని కోరుతూ యూటీఎఫ్ కష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు అజీజ్‌కు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వంపై పోరాటాల ఫలితంగా ప్రస్తుత ప్రభుత్వం మరుగుదొడ్ల ఫోటోల బాధ్యత నుండి ఉపాధ్యాయులను తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని. కాని ఈ ఫోటోలు ఎస్ఎంసి చైర్మన్, సభ్యులు, గ్రామ సచివాలయ అసిస్టెంట్ల చేత తీయించాలని చెప్పారనీ అలాగే ప్రతిరోజు సాయంత్రం 3 గం॥ల నుండి 3.30 మధ్య పది అంశాలతో కూడిన గూగూల్ ఫామ్ పూర్తి చేసి ప్రధానోపాధ్యాయులు అప్లోడ్ చేయాలని చెప్పారన్నారు. ఎస్.ఎం.సి. సభ్యులు, సచివాలయ అసిస్టెంట్ ఫోటోలు తీయకపోతే ప్రధానోపాధ్యాయులే బాధ్యత వహించాలని చెప్పడం దారుణం అన్నారు. మరుగుదొడ్ల ఫోటోల బాధ్యత తగ్గిందని భావిస్తున్న తరుణంలో మరింత భారాన్ని మోపుతూ ఉత్తర్వులు ఇవ్వడాన్ని యుటియఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.కావున మరుగుదొడ్ల ఫోటోలకు సంబంధించి ఏరకమైన పనులు ఉపాధ్యాయులకు అప్పజెప్పరాదని, తక్షణం మరుగుదొడ్ల ఫోటోల పని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే అన్ని రకాల బోధనేతర పనులను ఉపాధ్యాయుల నుండి తొలగించి, బోధనకే పరిమితం చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో యుటిఎఫ్ కష్ణా జిల్లా శాఖ అధ్యక్షులు బి కనకారావు, జిల్లా కార్యదర్శులు రాజ శ్రీధర్, టి నాగేశ్వరరావు మరియు కె రంగనాథ్, ఓ వెంకట నాగేంద్రరావు పాపయ్య, టి గంగరాజు, సిహెచ్ శ్రీనివాసరావు తదితరులు.ఉన్నారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం బాయ్స్ హైస్కూల్‌లో ఎంపీ నిధులు రూ.7 లక్షలు, వాకర్స్ అసోసియేషన్ నిధులు రూ.5.50 లక్షలతో నిర్మించిన ఓపెన్ జిమ్‌ను మంగళవారం బందరు ఎంపీ బాలసౌరి ప్రారంభించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఏఈఈ దాసు, పిఈటి నాగరాజు పాల్గొన్నారు.

బాయ్‌కాట్ చేసిన వాకర్లు

ఓపెన్ జిమ్ ప్రారంభ కార్యక్రమాన్ని వాకర్లు బాయ్ కాట్ చేశారని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కెవిఆర్ కిషోర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంపీ నిధుల నుండి 7 లక్షలు కేటాయించగా, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఐదున్నర లక్షలు ఖర్చుపెట్టి ఓపెన్ జిమ్‌కు చుట్టూ ఫెన్సింగ్ భద్రత కల్పించినట్లు చెప్పారు. పంచాయితీరాజ్ ఏఈఈ దాసు, గన్నవరం బాయ్స్ హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజులు పనిచేసిన మాకు కనీసం సమాచారం ఇవ్వలేదన్నారు. సమయానికి నాగరాజు స్కూల్లో హాజరు కాకపోవడంతో నిలదీసిన ప్రధాన ఉపాధ్యాయులపై దురుసుగా ప్రవర్తించిన సంఘటనలు ఎన్నో ఉన్నట్లు తెలిపారు. గతంలో ప్రధాన ఉపాధ్యాయురాలును బెదిరించడం, బ్లాక్మెయిల్ చేయడం తోటి ఉపాధ్యాయులను బెదిరించి బ్లాక్మెయిల్ చేయడం జరుగుతోందని వివరించారు. వాకర్లు గత పది సంవత్సరం నుంచి గన్నవరం బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ను వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో డెవలప్మెంట్ చేస్తున్నట్లు చెప్పారు. ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్ కు వాకర్స్ క్లబ్ సభ్యుల నుండి 5. 50 లక్షల రూపాయలు సహకరించినట్లు తెలిపారు. అటువంటి తమకు చెప్పకుండా ప్రారంభోత్సవ కార్యక్రమం చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఐదున్నర లక్షలు ఇచ్చిన దాతల పేర్లు రాయ మీద వేయడానికి నిరాకరించిన అధికారుల తీరును తప్పుపట్టారు. బాలుర ఉన్నత పాఠశాలలో పిఈటిగా పనిచేస్తున్న నాగరాజు ఆకత్యాలపై సాక్ష్యాలను ఉన్నతాధికారుల దష్టిలో పెడతామన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ జరిగిన తంతు గురించి ఆరా తీసి, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, ఈవో దాసును విచారించి తగిన న్యాయం జరిగేలా చేయాలని కోరారు. ఈ విషయంపై జిల్లా పరిషత్ చైర్మన్ దష్టికి అధికారులు దష్టికి తీసుకువెళ్తామన్నారు.

బిజెపి ఎంపి వ్యాఖ్యలపై నిరసన

ప్రజాశక్తి-గన్నవరం: బిజెపి పార్లమెంట్ సభ్యులు కంగాన రైతు ఉద్యమాలను అణిచివేయాలని వ్యాఖ్యలు చేయడంపై ఏపీ రైతు సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సూరగాని సాంబశివరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు ఉద్యమాలపై ఉక్కు పాదం మోపిందన్నారు. వ్యవసాయం లేకుండా చేయాలని బిజెపి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. ఆ పార్టీ ఎంపీ వ్యాఖ్యలే అందుకు నిదర్శనం అన్నారు. రైతులంతా మరో ఉద్యమంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నల్లూరి ధర్మారావు, సుబ్బారెడ్డి, జాస్తి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, కె.వెంకటేశ్వరరావు, విజయరావు, తదితరులు పాల్గొన్నారు. **బంటుమిల్లి:** బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్‌లో రైతు సంఘం నాయకులు నిరసన తెలిపారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు మాజేటి శ్రీనివాసరావు, నాయకులు జనార్ధనరావు, పట్టపు ఏసుబాబు, గౌరిశెట్టి వెంకటేశ్వరరావు, వెంకన్న, బాబూరావు, నారాయణరావు, ప్రసాదు, కొల్లూరి శ్యామలరావు, జన్యావుల కన్నారావు, పొదిలి వెంకన్న, సుంకర వెంకన్న, నాగమల్లేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ అధ్యక్షత వహించారు.

మండలికి మెగా పవర్ ఫెస్ట్ ఆహ్వానం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామి నాయుడు పర్యవేక్షణలో సెప్టెంబర్ 1న విజయవాడలో జరిగే మెగా పవర్ ఫెస్ట్‌కు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌ను మంగళవారం ఆహ్వానించారు. అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పద్మ విభూషణ్ పొందిన సందర్భంగా అభినందన సభ, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఆదివారం సాయంత్రం విజయవాడలో ఏర్పాటు చేశారు. ఈ మేరకు అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు సోడిశెట్టి కృష్ణప్రసాద్, లకనం శ్యాంప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇల్లూరి సుగుణబాబు బుద్ధ ప్రసాద్ స్వగహానికి వచ్చి వేడుకలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాదును శాలువాలు, పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ చిరంజీవి యువత అధ్యక్షులు కే రాకేష్ నాథ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పాదాల లోలాక్షనాయుడు, జిల్లా మాజీ అధ్యక్షులు పద్యాల వెంకటప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోగాది శివ విష్ణువర్ధన్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ పాల్గొన్నారు.

విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం: విషజ్వరాలు ప్రభలుతున్న తరుణంలో గ్రామాల్లో మెడికల్ క్యాంపులు చేపట్టాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చెప్పారు. గన్నవరంలోని శాసనసభ్యుని క్యాంపు కార్యాలయంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. డిఎంహెచ్ఓ గీతాభాయ్‌తో సహా అన్ని మండలాల వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ నియోజకవర్గంలో విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయితీ అధికారులతో సమన్వయం చేసుకొని బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం, యాంటీ లార్వా ఆపరేషన్లు లాంటివి చేయాలని సూచించారు. వైద్య శాఖ పరంగా అన్ని గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని అవసరమైన మందులు అందుబాటులోకి ఉంచుకోవాలని ఆదేశించారు. మరణాలు కలగకుండా అప్రమత్తంగా అండి ఎప్పటికపుడు సమాచారాన్ని అందించాలని ఆరోగ్యశాఖ అధికారులకు అల్టిమేటం జారీ చేసారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య కేంద్రం నుంచి రోజువారీ ఫీవర్ కేసుల నివేదికలు ఇవ్వాలన్నారు. పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలోని ఏ గ్రామంలోనైనా డెంగ్యూ కేసు నమోదైతే వెంటనే డాక్టర్ల బందం ఆ గ్రామానికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి, రక్త నమూనాలు సేకరించి, రక్త పరీక్షలకు పంపించాలని అన్నారు. ఆ గ్రామానికి చుట్టుపక్కల ప్రజలకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో మెడికల్ క్యాంప్ నిర్వహించాలని సూచించారు. సమీక్షా సమావేశం అనంతరం డిఎంహెచ్వో గీతా భాయ్ మీడియాతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులలో భాగంగా వైరల్ జ్వరాలు ఎక్కువగా ఉన్నాయని వాటి మీద దష్టి సారించాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సూచించారని చెప్పారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో సర్వే చేయడం జరిగిందన్నారు. సర్వే లో 267 కేసులు ఫీవర్ కేసులు ఉన్నాయని గుర్తించామని అందులో 41 టైఫాయిడ్ కేసులు ఉండగా మిగిలిన కేసులు విషజ్వరాలుగా గుర్తించడం జరిగిందన్నారు. బాధితులు వైద్యశాఖ పరిధిలో చికిత్స చేసుకొని ఇంటివద్దే ఉన్నారని చెప్పారు. అత్యవసర చికిత్స అవసరమైన వారిని దగ్గరుండి ఆసుపత్రికి పంపించడం జరుగుతుందన్నారు.

విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి-చల్లపల్లి: విద్యుద్ఘాతంతో యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పాగోలు గ్రామానికి చెందిన శ్రీపతి వెంకటేశ్వరరావు (30) పొలంలోని మోటార్ వద్ద ప్రమాదవశాత్తు షాక్‌కు గురై మంగళవారం మృతిచెందాడు. ఇతనికి ఏడాదిన్నర క్రితం వివాహం అయ్యింది. భార్య నీలవేణి ఐదు నెలల గర్భిణి. సంఘటన వివరాలు తెలుసుకున్న చల్లపల్లి ఎస్సై హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం అవనిగడ్డ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అందజసినట్లు ఎస్ఐ పివి సుబ్రమణ్యం తెలిపారు.

హత్య కేసులో యావజ్జీవం

ప్రజాశక్తి-గన్నవరం: పెట్రోల్ పోసి ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ 8వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు మంగళవారం తీర్పునిచ్చింది. నిందితుడు అజ్జంపూడి గ్రామానికి చెందిన కొడవలి శివ అలియాస్ నానిపై నేరం రుజువు కావడంతో జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

చోరీ కేసులో నిందితులకు జైలు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీలకు పాల్పడిన దొంగలకు సంవత్సరం పాటు కోర్టు కఠిన కారాగార శిక్ష విధించినట్లు సీఐ బి.వి శివప్రసాద్ తెలిపారు. ఆయన వివరాలు వెల్లడిస్తూ 7.3.2024న రాత్రి సమయంలో గన్నవరం లోని హెచ్ సి ఎల్ ఎదురుగా ఉన్న పీజీ హాస్టల్ నందు 4 సెల్ ఫోన్ లు దొంగిలించి నట్లు, అదేరోజు రాత్రి దావాజిగూడెం రోడ్డు, మోడల్ డైరీ నందు రూ.9,500 నగదు దొంగిలించినట్లు పోలీస్‌స్టేషన్‌కి ఫిర్యాదులు వచ్చాయి. గన్నవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులలో దర్యాప్తు అనంతరం దొంగలు మహంకాళి (కష్ణలంక), షేక్ బాష (కష్ణలంక)లను కోర్ట్ లో హాజరు పరచగా ముద్దాయి లకు రిమాండ్ విధించడం జరిగింది. తదుపరి దర్యాప్తు పూర్తిచేసి 8 యం.యం అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్, గన్నవరం నందు చార్జిషీట్ దాఖలు చేయగా న్యాయస్థానం విచారణ జరిపి మంగళవారం నిందితులు ఒక్కొక్కరికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష, రూ.500, జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా ఒక నెల జైలు శిక్ష అనుభవించవలసిందిగా న్యాయమూర్తి తీర్పుచెప్పారు. కృష్ణా జిల్లా ఎస్పీ ఆదేశానుసారం గన్నవరం డిఎస్పి గన్నవరం సీఐ పర్యవేక్షణ లో కోర్ట్ నందు సాక్ష్యులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసన్న వాదనలు వినిపించారు.

సేవారత్న అవార్డు పట్ల హర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు సేవా రత్న అవార్డు రావడం గర్వకారణమని టిడిపి చల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు అన్నారు. చెన్నైలో తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవ రత్న అవార్డు అందుకొని మంగళవారం ఉదయం అవనిగడ్డకు విచ్చేసిన బుద్ధ ప్రసాదును శ్రీనివాసరావు టిడిపి నాయకులు పురిటి గడ్డ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు నాదెండ్ల నరసయ్య ఘనంగా సత్కరించారు. బుద్ధ ప్రసాద్ ఈ నెల 29న అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఆగస్టు 30, 31 తేదీల్లో యూఎస్ఏ లోని వర్జినియాలో జరిగే అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్తా) 16వ వార్షికోత్సవ వేడుకలకు బుద్ధ ప్రసాద్ అంతర్జాతీయ అతిథిగా వెళ్లనున్నట్లు తెలిపారు. అనంతరం సెప్టెంబర్ మూడవ తేదీ చికాగో పర్యటనకు వెళ్లి పదో తేదీ స్వదేశానికి తిరిగి రానున్నట్లు తెలిపారు.

మాజీ ఎంపిపికి పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ: మాజీ ఎంపీపీ సింగం రాజేశ్వరి భర్త సింగం పరిపూర్ణానంద ఆదివారం మృతిచెందగా మంగళవారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మోదమూడి గ్రామం వెళ్లి మాజీ ఎంపీపీ సింగం రాజేశ్వరిని పరామర్శించారు. ఈ సందర్భంగా పూర్ణానంద చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ ప్రసాద్ పాల్గొన్నారు.

బదిలీలపై వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వాణిజ్య పన్నుల శాఖలో నెలకొన్న అనిశ్చితిని తొలగించి ఉద్యోగులు బదిలీలు ప్రక్రియ చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖ సర్వీస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా వాణిజ్య పన్నుల శాఖ డివిజన్ 1 కార్యక్రమం ముందు మంగళవారం భోజన విరామం సమయంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విజువల్ చాలెంజ్ ఎంప్లాయిస్ జి.అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్రబాబు మాట్లాడుతూ వాణిజ్య పన్నుల శాఖలో గందరగోళ పరిస్థితి నెలకొందని, ఉద్యోగులకు ఎటువంటి అధికారులు లేకుండా చేశారని దుయ్యబట్టారు. వికేంద్రీకరణ పేరుతో ఉన్నతాధికారులు వ్యవస్థను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. రాజ్యాంగ నిబంధనలు తుంగలో తొక్కి స్వప్రయోజనాల కోసం వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగులను బలి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించి బదిలీలు ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం సర్వీస్ అసోసియేషన్ డివిజన్ 2 అధ్యక్షుడు సిహెచ్.దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ వికేంద్రీకరణ పేరుతో జరిగిన అన్యాయాలపై విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. జీఎస్‌టిఒకు ఎటువంటి అధికారులు లేకుండా నిర్వీర్యం చేశారని, సరైన పని విధానాలను అమలు చేయాలని అన్నారు. పూర్వపు బదిలీలపై పునః పరిశీలన చేసి సర్కిల్ వ్యవస్థను తీసుకురావాలని తెలిపారు. ఆర్వో కార్యాలయాలను రద్దు చేసి వాణిజ్య పన్నుల శాఖలో పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ 1 అధ్యక్షుడు టి భాస్కరరావు, ఏపీ సబార్డినేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాపట్ల గోపాలకృష్ణయ్య, ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డాక్టర్లు, వైద్య సిబ్బందికి పటిష్ట భద్రత కల్పించాలి

- డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్

ఎనస్తీషియా వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వైద్య కళాశాలలు, బోధనాస్పత్రులు, జిల్లా, ఇతర అన్ని ఆస్పత్రుల్లో పనిచేసే డాక్టర్లకు ముఖ్యంగా మహిళా వైద్యులకు, వైద్య సిబ్బందికి పటిష్టమైన భద్రత కల్పించాలని ఎనస్తీషియా వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ కోరారు. బెంగాల్ ఆస్పత్రిలో పిజి వైద్య విద్యార్థినిపై జరిగిన హత్యాచారం ఘటనపై ఆయన మాట్లాడుతూ ఈ సంఘటన సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి రాష్ట్రంలోనూ అన్ని ఆస్పత్రుల్లో ముఖ్యంగా రాత్రి సమయంలో విధులు నిర్వహించే మహిళా డాక్టర్లు, మహిళా వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించాలన్నారు. అత్యాధునిక సెక్యూరిటీ వ్యవస్థలను ఏర్పాటు చేసి వెంటనే అప్రమత్తమయ్యేలా చూడాలని, పెద్దాస్పత్రుల్లో పోలీస్ అవుట్‌పోస్ట్‌లను ఏర్పాటు చేయాలని కోల్‌కతా ఘటనలో దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు.

మత్తు పదార్థాల నివారణపై అవగాహన

విజయవాడ : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ గుణదలలోని అంగన్‌వాడీ సెంటర్-2లో మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్క్‌షాప్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాల దుర్వినియోగం క్రమంగా ఒక ప్రజారోగ్య సమస్యగా రూపుదాల్చుతోందని, వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్వాగ్యులౌతున్నారని అన్నారు. అనంతరం నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ ఎస్.కె.నజ్మా మాట్లాడుతూ ఈ రకమైన సమస్యలకు మానసిక వైదులు, సైకాలజిస్టు మరియు సైకాలజీ అనుభవం కలిగిన నిపుణులచే ఉచితంగా నిర్వహించబడునని, ఈ లాంటి రకమైన సమస్యలకు నీతోడు మానసిక వికాసకేంద్రాన్ని 9490492020కి ఉచితంగా సంప్రదించవచ్చు అని, తెలియజేసారు. అనంతరం అంగన్‌వాడీ సూపర్ వైజర్ ఎస్.కె.రిహానా బేగం మాట్లాడుతూ మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై అంగన్ వాడీ టీచర్స్‌కి నవజీవన్ బాల భవన్ వారు అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గుణదల అంగన్ వాడి సెక్టార్-2 విభాగాల టీచర్స్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి - నందిగామ : ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పని సరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని నందిగామ సిఐ వై.వి.ఎల్.నాయుడు హెచ్చరించారు. మంగళవారం నందిగామ గాంధీ సెంటర్లో సిఐ వాహనాలు తనిఖీ చేశారు. లైసెన్స్, హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించారు. ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మైనార్లకు వాహనాలు ఇస్తే ప్రమాదమని సిఐ అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్‌కు ఆదేశాలు జారీ చేశారు.

ప్రజాదర్బార్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో మంగళవారం జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) లతో కలిసి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా జయంతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గం ముప్పాళ్ళ గ్రామంలో మదర్ థెరిస్సా రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కోంద్రు రమేష్ బాబు పాల్గొని మదర్ థెరిసా విగ్రహానికి నివాళులర్పించారు. కోంద్రు ప్రభాకర్, ముప్పాళ్ళ టిడిపి నాయకులు ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శాంబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి : డిసిపి

ర్యాలీ నిర్వహించిన డిసిపి హరికృష్ణ తదితరులు

ప్రజాశక్తి - భవానీపురం : వాహనదారులు హెల్మెట్ ధరించటం ద్వారా తమ కుటుంబాలను కాపాడుకోవాలని డిసిపి హరికృష్ణ తెలిపారు. స్థానిక భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో డిసిపి హరికృష్ణ ఆధ్వర్యంలో శివాలయం సెంటర్‌లో మంగళవారం హెల్మెట్ వాడకంపై ప్రత్యేక అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి హరికృష్ణ మీడియాతో మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వులు మేరకు వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ఇప్పటికే అనేక పాఠశాలల్లో, కాలేజీల్లో హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని అన్నారు. ఇటీవల కాలంలో నేషనల్ హైవేపై, సిటీలో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిలో హెల్మెట్ లేని ప్రయాణం వల్లే ఎక్కువగా గాయాలు అవుతున్నాయని, కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. హెల్మెట్ లేని ప్రయాణం వల్ల పొరపాటుగా జరిగే రోడ్డు ప్రమాదంలో తమ నిండు జీవితాన్ని పణంగా పెట్టాల్సి వస్తుందన్నారు. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలు పరిస్థితి అతలాకుతలం అవుతున్నాయని హితం పలికారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే మా పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి అమలుపరిచి చూపించాలని, తద్వారా ప్రజలకు మార్గదర్శకంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా రోడ్డుపై నడిచి వెళ్లేవారు ఒక క్రమ పద్ధతిలో వాహనాలకు అడ్డు వెళ్లకుండా ప్రయాణించడం వల్ల వాహన చోదకులకు ఇబ్బంది లేకుండా రోడ్డు ప్రమాదాల నుండి తప్పించుకోవచ్చని అన్నారు. హెల్మెట్ ధరించడం వలన ప్రయోజనం వాహనచోదకులందరికీ తెలిసినప్పటికీ ఏదో కొద్ది కొద్దిపాటి అశ్రద్ధ, నిర్లక్ష్యంతో కుటుంబాలను అనాథలను చేయవద్దని, మీ ప్రాణ రక్షణ మీ కుటుంబ రక్షణ కోసం హెల్మెట్ ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ ఎసిపి రాజారావు, భవానీపురం సిఐ కె.ఉమామహేశ్వరరావు, వెస్ట్ డివిజన్, నార్త్ డివిజన్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంఎల్ఏ సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గ పరిధిలో గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచించారు. మంగళవారం కాకాని నగర్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. వ్యర్థాలను రహదారులపై నిల్వ చేయకుండా వాహనాల్లో వేరే ప్రాంతాలకు తరలించాలన్నారు. కాలువల్లో దోమలు నివారణ మందు పిచికారీ చేయాలన్నారు.వ్యాధుల సీజన్‌గా పిలవబడే కాలంలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రోజూ పారిశుధ్య పనులు నిర్వహించడంతోపాటు వ్యాధులు అధికంగా వ్యాప్తి చెందే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతంలో శుభ్రత, పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఇంటి వాతావరణం, పరిసరాల పరిశుభ్రత, వ్యాధులపై అవగాహన కల్పించాలి. దాంతోపాటుగా ప్రతి రోజు కాలువల్లో మురుగు తొలగింపు, తడి చెత్త నిల్వ లేకుండా చూడాలి. ఖాళీ ప్రదేశాలలో, కాలువల్లో మురుగునీటిపై వ్యాపించే దోమలను లార్వా దశలోనే అంతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు.దోమలను అంతం చేసేందుకు ఏబెట్, పైరిత్రిమ్, మలాథియాన్‌తో స్ప్రే, ఫాగింగ్ చేయాలన్నారు. వాటితోపాటు ప్రతి వీధిలోనూ చెత్తను తొలగించిన పిదప బ్లీచింగ్ చల్లి, పట్టణాల్లో పరిశుభ్రమైన వాతావరణం కనిపించేలా చూడాలన్నారు.

29న గిడుగు రామమూర్తి పంతులు జయంతి వేడుకలు

విజయవాడ : నవ్యాంధ్ర రచయితల సంఘం, గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్-శంకరం వేదిక ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 29 (గురువారం) ఉదయం 10 గంటలకు విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరుగనున్నాయని తెలిపారు. తెలుగు భాషా పరిరక్షణపై కవి సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో గిడుగు జాతీయ భాషా సాహిత్య కళా సేవా రంగాల పురస్కారాల ప్రదానం వుంటుందని తెలిపారు. నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణ సభాధ్యక్షత వహించే ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ లిటరేచర్ అండ్ వెబ్‌సైట్ కమిటీ చైర్మన్ టి.డి.జనార్దన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఆంధ్రప్రభ సంపాదకులు వైఎస్ఆర్ శర్మ, తెలుగు వన్ వ్యవస్థాపకులు కంఠంనేని రవిశంకర్, సాహితీవేత్త జెల్ది విద్యాధరరావు, గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ చైర్మన్ కాంతికృష్ణ, శంకరం వేదిక అధ్యక్షులు యలవర్తి ధనలక్ష్మి, సంఘసేవకులు కె.శ్రీనివాస్ గౌడ్ హాజరవుతారన్నారు. కవి సమ్మేళనం కార్యక్రమం కోసం 92464 15150 నెంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భవానీపురం : అనారోగ్యంతో మరణించిన టిడిపి కార్యకర్త ఎర్ర రాజు కుటుంబానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో మంగళవారం ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది 51వ డివిజన్ టిడిపి అధ్యక్షులు యం.డి.జాహీద్‌తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే సుజనా సూచన మేరకు మట్టి ఖర్చుల నిమిత్తం కార్యాలయ సిబ్బంది ఆర్థిక సాయం అందజేశారు.

ఉద్యోగికి అభినందన

జగ్గయ్యపేట: సిమెంటు కర్మాగారంలో ఉద్యోగోన్నతి పొందిన రఘురాంను మంగళవారం సామినేని ఉదయభాను అభినందించారు. మండలంలోని జయంతి పురం గ్రామానికి చెందిన వాడకొప్పుల రఘురాం 2019 సంవత్సరంలో ఉదయభాను సిఫార్సు మేరకు నంద్యాలలోని ఓ సిమెంట్ కర్మాగారంలో ఇంజనీర్‌గా ఉద్యోగంలో చేరి వేరొక కర్మాగారంలో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగోన్నతి పొందాడు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయభానుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన రఘురాంను సామినేని శాలువాతో సన్మానించారు.

ప్రతి రైతుకూ సర్వే ధ్రువీకరణ పత్రం

కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ రెవిన్యూ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ మీకోసం మీటింగ్ హాల్లో రెవెన్యూ అధికారుల సమావేశం నిర్వహించి రెవెన్యూ శాఖకు సంబంధించి గ్రీవెన్స్, నీటి తీరువా, నాలా పన్ను వసూళ్లు, మ్యూటేషన్స్, సిసిఆర్సి కార్డుల జారీ, జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు భూ కేటాయింపులు, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్స్ జారీ, పెండింగ్ అలినేషన్స్, చౌక ధరల దుకాణాల ఖాళీల భర్తీ, ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రగతి తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రెవెన్యూ సదస్సులు నిర్వహించవలసి ఉంటుందన్నారు. ప్రతి గ్రామంలో గ్రీవెన్స్ ప్రొఫైల్ అంటే ఏ రకమైన సమస్యలపై అర్జీలు వస్తున్నాయి విశ్లేషించాలని, రెవెన్యూ సదస్సులలో ఎక్కువగా ఏ సమస్యలు వచ్చే అవకాశం ఉంది ముందుగా అంచనాకు రావాలని, అట్టి సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. తద్వారా రెవెన్యూ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కలిగేలా పనిచేయాలన్నారు. పెండింగ్ సర్వే సమస్యలు కలెక్టర్ సమీక్షిస్తూ ప్రతి గ్రామంలో వివాదాలు లేని భూములకు సంబంధించి సబ్ డివిజన్స్ కరెక్ట్ గా చేయాలని, తద్వారా భవిష్యత్తులో వచ్చే భూవివాదాలను అరికట్టవచ్చు అన్నారు. సబ్ డివిజన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, సబ్ డివిజన్స్ కానివి గుర్తించి, దరఖాస్తు చేయించాలని అన్నారు. ప్రతి రైతు భూమికి సరైన సరిహద్దులతో కూడిన సర్వే ధ్రువీకరణ పత్రం అందించాలని ఇదే మన లక్ష్యం అన్నారు. నాలా కన్వర్షన్ సంబంధించి వ్యవసాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు అనుమతులు మంజూరు చేయునప్పుడు నిర్దేశించిన ఫీజు చెల్లిస్తే నిర్దిష్ట కాలపరిమితిలో ఆటోమేటిక్గా అనుమతులు వస్తాయని చాలామంది భావిస్తున్నారని, వీటి అనుమతులపై క్షేత్రస్థాయిలో తప్పకుండా పరిశీలన జరగాలని, క్యాజువల్ గా తీసుకోవద్దని, తరువాత సమస్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు.

ఓటర్ల జాబితా సవరణకు చర్యలు

జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025 షెడ్యూల్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ల జాబితాలు ఇంటింటి వెరిఫికేషన్ కార్యక్రమం వేగవంతం గావించాలని, అక్టోబర్ 18లోగా పూర్తి చేయాలని అన్నారు. ఇప్పుడు ఎన్నికలు లేవని నిర్లక్ష్యం చేయవద్దని ఇది కూడా చాలా సీరియస్ గా తీసుకోవాలని అన్నారు. ఫారం-6, 7, 8 పెండింగ్ క్లైములు నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని, దీనిపై బిఎల్ఓలకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో 22ఎ నిషేధిత జాబితా నుండి తొలగింపునకు అందిన అర్జీలపై సమగ్రంగా క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ జరగాలని, ఇది చాలా సున్నితమైన అంశమని, నూరు శాతం కరెక్ట్ గా ఉంటేనే అనుమతించడం జరుగుతుందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ శ్రీదేవి, బందరు, ఉయ్యూరు, గుడివాడ ఆర్డీవోలు ఎం వాణి, డి రాజు, పద్మావతి, డిఎస్ఓ వి పార్వతి, డిఎం సివిల్ సప్లైస్ తోట సతీష్, కలెక్టరేట్ ఏవో సిహెచ్.ఆంజనేయ ప్రసాద్, జిల్లాలో వివిధ మండలాల తాసిల్దారులు, డీటీలు, సంబంధిత విభాగాల కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిలిపివేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడ: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు, నివాస గృహాలకు విద్యుత్ స్మార్ట్‌మీటర్ల బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి హయాంలో పెద్ద ఎత్తున అవినీతి చోటుచేసుకుందని టిడిపి ప్రభుత్వ ప్రతిపక్షంలో ఉండగా ఈ మీటర్లను వ్యతిరేకించిందన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఒప్పందాన్ని రద్దు చేయకపోగా స్మార్ట్ మీటర్ల ప్రక్రియను కొనసాగించడం దారుణమన్నారు.

పంచాయతీ అధికారుల చొరవ ప్రశంసనీయం

ప్రజాశక్తి-చల్లపల్లి: సాయంత్రం అయితే కటిక చీకట్లో గడిపే నిరుపేద చిన్నారులకు ప్రభుత్వ యంత్రాంగం విద్యుత్ వెలుగులునింపిది. ఇటీవల ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని పెంచుల కాలనీలో చిన్నారుల పరిస్థితిని పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. చిన్నారుల సమస్యలను ఫోటోలతో సహా అధికారులకు వివరించారు. ఆయన వినతికి తక్షణమే స్పందించిన డిఎల్పిఓ జ్యోతిర్మయి,ఎంపీడీఓ చిన రాట్నాలు, సర్పంచి కొల్లూరి కోటేశ్వరరావు చిన్నారులు నివాసం ఉంటున్న షెడ్డుకు మంగళవారం విద్యుత్ సౌకర్యం కల్పించారు. సమస్యపై చొరవ తీసుకుని వాళ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించిన పంచాయతీ అధికారులకు సురేష్ బాబు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేత మేడేపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.



ఎంఎల్ఎకు వినతిపత్రం ఇస్తున్న ఆయాలు

స్కూల్ ఆయాలకు జీతాలు చెల్లించాలి : సిఐటియు

పెనమలూరు: స్కూల్ ఆయాలకు వెంటనే జీతాలు విడుదల చేయాలని ఎంఎల్ఎ బోడే ప్రసాద్‌కు సిఐటియు నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. పెనమలూరులోని హైస్కూల్, ఎలిమెంటరీ స్కూల్ ఆయమ్మకు గత ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఆయన రూ.6 వేలు జీతం పడేలా ప్రభుత్వం అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ 15 రోజుల క్రితం పెనమలూరు ఎంఇఒకు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చామన్నారు. ఇచ్చే అరకొర వేతనం ఆరు నెలలుగా ఇవ్వపోవడంతో ఆయాలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీ, కరీం, తేరేజమ్మ, సుజాత, నాగమణ, బిబీ పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకల్లో తులసిబాబు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక కాకర్ల వీధిలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో కృష్ణాష్టమి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా తెల్లవారు జాము నుండి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు విశేష అభిషేకాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో టిడిపి నాయకులు కామేపల్లి తులసిబాబు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో యార్లగడ్డ వాసు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో ఎంపి పర్యటన

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో వేంచేసియున్న శ్రీకాకుళేశ్వర స్వామివారిని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో సహాయ కార్యదర్శి సూర్య చక్రధరరావు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బాలకోటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు తుమ్మల చౌదరి బాబు, ఎంపీటీసీ తాడికొండ చిన్న, సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడపకుండా చూడాలి

ప్రజాశక్తి-చల్లపల్లి: మైనర్లు వాహనాలు నడిపితే వాహనాలను స్వాధీనం చేసుకుని తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మేడేపల్లి సుబ్బారావు కోరారు. చల్లపల్లి సర్కిల్ లో పోలీస్ అధికారులుగా బాధ్యతలు చేపట్టిన సిఐ ఈశ్వరరావు, ఎస్ఐ సుబ్రహ్మణ్యం లను అసోసియేషన్ పక్షాన మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా నేతలు పోలీసు అధికారులతో మాట్లాడుతూ ఇటీవల మైనర్ విద్యార్థులు వాహనాలు నడుపుతూ వాళ్లతో పాటు రోడ్డుపై వెళ్లే ఇతరుల ప్రాణాలు కోల్పోవడానికి కారణం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో నేతలు మద్దాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దు : సిఐ

ప్రజాశక్తి-చల్లపల్లి: ఆశకు పోయి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని చల్లపల్లి సిఐ కె.ఈశ్వరరావు ప్రజలకు సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీస్‌స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త నెంబర్ లనుండి వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. ఎక్కువ మొత్తం లో డబ్బులు చెల్లిస్తామని ఆశ చూపే ఏ విధమైన ప్రకటనలు నిజం కాదని గుర్తించాలన్నారు. ఆశను ఆసరాగా తీసుకోని సైబర్ నేరగాళ్ళు తమ కార్యకలాపాలు సాగిస్తుంటారని అలాటి ఆశకు పోయి మోసపోవద్దని సూచించారు. ఏ బ్యాంకు వారు తమ వివరాలు తెలపమని కోరరని అలాంటి మెసేజ్‌లు వస్తే వాటిని నమ్మవద్దని తెలిపారు. ఇతర దేశాల నుండి వచ్చే ఫోన్ కాల్స్‌ను లిఫ్ట్ చేయవద్దన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ నేరగాళ్ళు కొత్త విధానాలతో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. చల్లపల్లిలో ఒక వ్యక్తి ఇటీవల బ్లాక్ ట్రేడింగ్ యాప్ ద్వారా రూ. 27 లక్షలు పోగొట్టుకున్న సంఘటన జరిగిందని తెలిపారు. లోన్ యాప్ ద్వారా ఎవ్వరు లోన్ తీసుకోవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. వ్యాపారస్తులు తమ షాపుల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వెనిగండ్ల చొరవతోనే పీజీ కోర్సులకు అనుమతి : యలవర్తి



ప్రజాశక్తి-గుడివాడ: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవతోనే డా.గురురాజు ప్రభుత్వ హోమియో కళాశాలలో పీజీ కోర్సులకు జాతీయ హోమియో మండలి ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయ ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు డా.గోర్జి సత్యనారాయణ, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్‌తో కలిసి మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత వైసిపి పాలన వల్ల గుడివాడ హోమియో కళాశాలలో పీజీ కోర్సులు రద్దు చేయడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటనలో భాగంగా హోమియో కళాశాలను సందర్శించడం జరిగిందన్నారు. ఆ సమయంలో కళాశాల విద్యార్థులు పీజీ సీట్లను రద్దు చేయడంతో తామంతా నష్టపోతామంటూ రాము దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే ఢిల్లీ స్థాయిలో కృషి చేసి అనుమతులు సాధించడం వల్ల, డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియో కళాశాలలో 2024-25 వార్షిక విద్యా సంవత్సరంలో పీజీ కోర్సులకు అనుమతులు ఇస్తూ, జాతీయ హోమియో మండలి ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

కెయు ఉపకులపతి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఆర్.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కృష్ణా విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత సమాజం కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపకులపతి మాట్లాడుతూ నేటి యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిస గా మారి భవిష్యత్ ను అంధకారం చేసుకుకుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భముగా డ్రగ్స్ రహిత సమాజం కోసం భాగస్వాములు అవుదాం అంటూ ప్రతిజ్ఞ చేశారు. ఆనంతరం విశ్వవిద్యాలయ ఆవరణలో విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్‌బాబు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి, ప్రోగ్రామ్ అధికారులు గోపి, కవిత తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నిమ్మలను కలిసిన ఎంపి, ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గంలో అన్నదాతలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడానికి విజయవాడ ఎంపి కేశినేని చిన్నితో కలిసి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మంగళవారం నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని కలిశారు. విజయవాడలో మంత్రి కార్యాలయంలో జగ్గయ్యపేట నియోజకవర్గంలోని మున్నేరు పోలంపల్లి డ్యాం అభివృద్ధికి సంబంధించి, వేదాద్రి ఎత్తుపోదల పథకం పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి కోసం అభివద్ధికి సంబంధించిన నిధులు విషయమై మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేటకు మంత్రి నిమ్మల రామానాయుడిని రావలసిందిగా ఆహ్వానించారు. ముక్త్యాల, వేదాద్రి, పోలంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్లు పరిశీలించి వాటి అభివద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కంచల, వేదాద్రి స్కీమును అభివృద్ధి చేసి పున:ప్రారంభించుకోవాలని భావిస్తున్నట్లు వివరించారు.

ఉపకార వేతనాలు పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన మైలవరం స్థానిక ఎస్ఎస్‌కె ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు, అనాథ వికలాంగ పిల్లలకు ఉపకార వేతనాలు అందజేశారు. ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొత్తం 16 మంది విద్యార్థులకు 19 మంది వికలాంగ పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి బాలు మాట్లాడుతూ ఉపకార వేతనాలందజేసిన వారిని అభినందించారు. మోస్ట్ చైర్మన్ చనుమోలు వరప్రసాద్ మాట్లాడుతూ మోస్ట్ ద్వారా విద్య, హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారు కాటమనేని వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ ఏ విటల్ బాబు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ కోశాధికారి గూడూరు నాగిరెడ్డి మోస్ట్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి - కంచికచర్ల, వీరులపాడు : కంచికచర్ల సమీపంలో గల ఏకత్వ సిబిఎస్ఇ ఇంగ్లీషు మీడియం. స్కూల్‌లో మంగళవారం.శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏకత్వ డైరెక్టర్ అమరనేని మనోజ్ అకాడమిక్ డైరెక్టర్ సింధూర ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, శ్రీకృష్ణ, గోపికల వేషధారణతో చేసిన నత్యాలు చూపరులను అలరించాయి. స్కూల్ ప్రిన్సిపాల్ సూర్యవతి స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

తిరువూరు : తిరువూరు మండలం సూరవరం (గోకుల్‌నగర్) టిడిపి సీనియర్ నాయకులు రాచబంటి వెంకట్రాది యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆయన ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎంపిపి గద్దె వెంకటేశ్వరరావు, మాజీ జడ్‌పిటిసి సభ్యురాలు కిలారు విజయ బిందు, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు వాకధాని లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోమటి వెంకటరామారావు, గంపలగూడెం మండల టిడిపి అధ్యక్షుడు రేగళ్ళ వీరారెడ్డి, నర్సింగ్ నాగరాజు, కొప్పుల కష్ణ తదితరులు పాల్గొ న్నారు.

నందిగామ : నందిగామ రైతుపేట డౌన్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు సాయంత్రం నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికలు వేషాధారణలో నత్య ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. అనంతరం ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు దుద్దుకూరి శ్రీనివాసరావు, గంగుల దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు

జ్యూట్ బ్యాగ్‌ల తయారీపై శిక్షణ

జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలకు చెందిన మహిళలకు జ్యూట్ బ్యాగ్ తయారీలో ఐదు రోజులు పాటు శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులకు ఎన్టీఆర్ జిల్లాలోని వివిధ గ్రామాల నుండి 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతులు నామ్ (ఎన్ఎఆర్ఎం) హైదరాబాదు వారి ఆర్థిక సహాయంతో సమస్త కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కృష్ణంరాజు అధ్యక్షతన డాక్టర్ ఆర్.ప్రభావతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వ్యవసాయ పరిశోధన యాజమాన్య సంస్థ ప్రతినిధి డాక్టర్ పి.సుప్రియ సైంటిస్ట్ (ఐ.సి.ఎ.ఆర్) పాల్గొన్నారు.

ఎంఎల్‌సి బొత్సను కలిసిన సామినేని

జగ్గయ్యపేట : విశాఖ జిల్లా స్థానిక సంస్థల కోటాలో ఎంఎల్‌సిగా ఎన్నికైన బొత్స సత్యనారాయణను మంగళవారం విజయవాడ లెమన్ ట్రీ హోటల్‌లో ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన బొత్స సత్యనారాయణకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కావేటి మనోహర్ నాయుడు, డాక్టర్ మహబూబ్, నాగేళ్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదును సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - తిరువూరు : రైతులు సాగు చేసిన పంటలకు సంబంధించిన ఈ-పంట నమోదు కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలని తిరువూరు మండల వ్యవసాయాధికారి పి.పద్మ సూచించారు. మండలంలోని వావిలాల రైతుసేవ కేంద్రం పరిధిలోని వెంకటేశ్వర నగర్‌లో జరుగుతున్న ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను ఎఒ మంగళ వారం పరిశీలిం చారు. వరి, పత్తి, మిర్చి, మొక్క జొన్న, చెరకు, పెసర, మినుము వంటి పైర్లను సాగు చేసిన రైతులకు పంట నమోదు చేయించుకుంటే కలిగే ప్రయోజనాలు వివరించాలని, పంటల బీమా, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు పంట నష్టపరిహారం, సున్నా వడ్డీ రుణాలు, ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లో పంట అమ్ముకోవడం వంటి వాటిపై అవగాహన కల్పించాలని ఎఒ కోరారు. (సెప్టెంబర్ 15వ తేదీతో ఈ-పంట నమోదు ప్రక్రియ ముగుస్తున్నందున ఈ - పంట నమోదు, ఇకెవైసి (వేలి ముద్రలు) వేగవంతం చేయాలని విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్స్‌కు ఎఒ పద్మ సూచించారు.

గెస్ట్‌హౌస్ దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్‌కు సంబంధించిన గెస్ట్ హౌస్‌ను ఇష్టానుసారంగా వినియోగించేందుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యదర్శి, తెలుగు నాడు కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు దర్శనపు స్వతంత్ర కుమార్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ప్రతిష్టాత్మకమైన అవార్డులు పొందిన నార్ల తాతారావు తాప కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవమానకరమైన సంఘటనను తీవ్రంగా ఒక ప్రకటనలో ఖండించారు. ఇటువంటి చర్యలు సంస్థకు చెడ్డ పేరు తీసుకువచ్చేవి కనుక అక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఉన్నత అధికారులకు తెలియకుండా గెస్ట్‌హౌస్‌లో ఉపయోగించడానికి తక్షణమే గౌరవ సీఈ అధికారుల మీద చర్యలు తీసుకొని వారిని విధుల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా గెస్ట్‌హౌస్‌లో నిర్దిష్టమైన భద్రత ఏర్పాట్లు రికార్డులు మెయింటినెన్స్ చేయాలని కోరారు.

కలాం అవార్డు ప్రదానం

ప్రజాశక్తి - నందిగామ : మదర్ థెరిస్సా జయంతిని పునస్కరిం చుకొని మదర్ సర్వీస్ సొసైటీ రెండో వార్షికో త్సవ సంద ర్భంగా విజయ వాడ గాంధీ నగర్ హను మంతరాయ గ్రంథాలయం ఆడిటోరియంలో నిర్వ హించారు. మదర్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో నందిగామ విలేకరి ఎం.ఎ.ఖాజా మొహిద్దిన్‌కు ఎపిజె అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు అందజేశారు.

సిఐకు ఎన్‌టిఆర్ చిత్రపటం బహూకరణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ సిఐ వైవివిఎల్ నాయుడిని టిడిపి నాయకులు మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. 302 'సినిమాల ఎన్టీఆర్ ఆకృతితో చేసిన చిత్రపటం అందజేశారు. ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు వడ్డెల్లి సాంబశివరావు ఆల్ ఇండియా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు వడ్డేల్లి సాంబశివరావు, నందిగామ నియోజకవర్గ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ కాజా సిఐని కలిశారు.

ఎన్‌ఎంయు నేత ఆనంద్‌కు నివాళి

ప్రజాశక్తి - తిరువూరు :

బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆర్టీసీ కండక్టర్ మృతి చెందారు. తిరువూరు ఆర్టీసీ డిపోలో సుదీర్ఘ కాలంగా కండక్టర్‌గా పనిచేస్తున్న కెబివి.ఆనంద్ (47) మూడు రోజుల నుండి బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ విజయవాడలోని ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆయనకు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. విజయవాడ - భద్రాచలం రూట్‌లో కండక్టర్ గా ఎక్కువగా విధులు నిర్వహిస్తున్న ఆనంద్ నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయు) డిపో కమిటీ కోశాధికారిగా కూడా కొనసాగుతున్నారని ఎన్ ఎం యు రీజనల్ ప్రెసిడెంట్ డెక్క వెంకటేశ్వరరావు తెలిపారు. ఆనంద్ మృతదేహాన్ని ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు సందర్శించి నివాళులర్పించారు.

పాఠశాలకు మోటారు అందజేత

ప్రజాశక్తి మైలవరం : మండలంలోని గణపవరం గ్రామంలోని ఎంపియుపిఎస్ స్కూలుకు మంగళవారం గణపవరం తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు అక్కల రమణారెడ్డి తన సొంత నిధులతో మోటార్ను అందజేశారు. పాఠశాలలో ఉన్న మోటర్ చెడిపోవడంతో తాగునీటి కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఉపాధ్యాయులు రమణారెడ్డి దష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన అక్కల రమణారెడ్డి తన సొంత నిధులతో మోటార్ను ఏర్పాటు చేశారు. అడిగిన వెంటనే సహకరించిన రమణారెడ్డిని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలవిద్యా కమిటీ నెంబర్ ఎం భద్రారెడ్డి, కట్టవెంకటరెడ్డి, జి.రాజేష్, చిన్ని సాంబ, జమలయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై సదస్సు

జగ్గయ్యపేట: మండలంలోని గండ్రాయి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం 'వ్యక్తిత్వ వికాసం' కార్యక్రమం నిర్వహించారు. ఎపిజె అబ్దుల్ కలాం లీడ్ ఇండియా 2020 ప్రోగ్రాం ట్రైనర్ రావూరి రాజు జిల్లా షెడ్యూల్ కులాల అధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఆయన పదో తరగతి విద్యార్థులకు పదో తరగతిలో 90శాతం కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకోవడం ఎంత అవసరం, దాని ద్వారా ట్రిబుల్ ఐటీ ఇడుపులపాయ, నూజివీడు, శ్రీకాకుళం, ఒంగోలులో ఉచిత ప్రవేశం ఎలా సాధించవచ్చు అనే విషయాన్ని వివరించి విద్యార్థుల్లో ప్రేరణ కలిగించారు. భారతదేశం నుండి ఇతర దేశాలలో ఎలా స్థిరపడవచ్చు అన్న విషయాన్ని వివరించి ఆ ప్రాధాన్యతను తెలిపారు. ప్రధానోపా ధ్యాయులు డి.సైదులు పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు

ప్రజాశక్తి - మైలవరం : గణపవరం గ్రామం నుండి గణపవరం అడ్డ రోడ్డు వరకు మూడు కిలోమీటర్లు మేర రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చే కార్యక్రమానికి గణపవరం టిడిపి నాయకులు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఎంఎల్‌ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు గణపవరం టిడిపి అధ్యక్షులు ఉమ్మరమణారెడ్డి, గౌరవ అధ్యక్షులు అక్కల రమణారెడ్డి టిడిపి నాయకులు కట్ట వెంకటరెడ్డి జెసిబిలు సహాయంతో మూడు కిలోమీటర్ల మేర రహదారికి ఇరువైపులా, రహదారిపైనా ఏర్పడిన గుంతల్లో గ్రావెల్ పోశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పీటల నాగరాజు, బెల్లంకొండ లక్ష్మయ్య, గుణగంటి రాజేష్, చిన్న సాంబ, సంధి పాము కిషోర్, సందీపం కోటేష్, జమలయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం :

భవానీపురం పరిధిలోని 11 కె.వి. ఐరన్ యార్డ్ ఫీడర్ లైన్ల మరమ్మత్తులలో భాగంగా ఈనెల 28వ తేదీ బుధవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు (2 గంటలు) పాటు కరెంట్ ఆఫీస్ ఎదురు పాత యం.ఐ.జి బ్లాకులు మరియు యల్.ఐ.జి బ్లాకులు, ఐరన్ యార్డ్, రిలయన్స్ పక్కన పడమటవారి వీది వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పరిశ్రమల్లో ప్రాణ ఆస్తి నష్ట నివారణకు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ కంపెనీ యాజమాన్యాలను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది.సమావేశానికి ముందు కలెక్టర్ జిల్లాలోని పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. ఆయా కంపెనీలు పాటిస్తున్న భద్రతా ప్రమాణాలపై కంపెనీ ప్రతినిధులతో చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కంపెనీ వారి కార్మికులు లేదా ఉద్యోగులు వ్యక్తిగత రక్షణ పరికరాలు (పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్మెంట్) తప్పనిసరిగా ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కంపెనీ మార్గదర్శకాల ప్రకారం గ్లౌస్ లు, గౌన్లు, షూ కవర్లు, హెడ్ కవర్లు, మాస్కులు, రెస్పిరేటర్లు, కంటి రక్షణ, ఫేస్ షీల్డ్లు వంటి రక్షణ పరికరాలు కలిగి ఉండాలన్నారు. ప్రమాద సంకేతాలు పరిశ్రమలోని అన్ని ప్రదేశాలలో పనిచేస్తున్న కార్మికులకు వెంటనే చేరే విధంగా పకడ్బందీ ఏర్పాట్లు కలిగి ఉండాలని సూచించారు.కంపెనీలోని కార్మికుల భద్రతే తొలి ప్రాధాన్యమని, పనిచేసే చోట వారి ప్రాణాలకు రక్షణ ఉన్నప్పుడు సహజంగానే కంపెనీ అభివృద్ధి చెందుతుందని ఆయన గుర్తు చేశారు. అనంతరం ఆయన జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశానికి సంబంధించిన అజెండా అంశాలపై అధికారులతో చర్చించారు. వీరవల్లి, మల్లవల్లి,

చల్లపల్లి వంటి ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సింగిల్ విండో పద్ధతిపై అనుమతులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ శ్రీనివాసరావు, ఏపీఐఐసీ జిల్లా జోనల్ మేనేజర్ మధు, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సిఆర్డిఏ జెడి ధనుంజయ రెడ్డి, డిపిఓ నాగేశ్వర నాయక్, ఏపిస్ ప్రసాద్, లేబర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ ఆశారాణి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో అర్జీలు పరిష్కారమయ్యేలా చూడాలి

మీకోసం అర్జీల పరిష్కారంలో సరైన విధానం అనుసరించేలా క్షేత్రస్థాయి అధికారులను చైతన్యపరచాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కార్యక్రమ విభాగం సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి మీకోసం అర్జీల పరిష్కారంపై సమీక్షించారు. తొలుత జిల్లా కలెక్టర్ పి.జి.ఆర్.ఎస్.వెబ్ సైట్లో జిల్లాకు సంబంధించి వచ్చిన కొన్ని అర్జీలు, సంబంధిత ప్రభుత్వ శాఖలు పరిష్కరించిన వివరాలు పరిశీలించారు. అర్జీదారులు తమ దరఖాస్తులలో ఏ సమస్యలు ప్రస్తావించారు లేదా ఏ విజ్ఞప్తులు చేశారు, అందులకు సంబంధిత అధికారులు అప్లోడ్ చేసిన సమాధానం ఏమిటో జిల్లా కలెక్టర్ గమనించారు. అనంతరం సంబంధిత అర్జీదారునికి ఫోన్ చేసి వారు తెలిపిన సమస్య పరిష్కారం అయ్యిందా లేదా అధికారి ఎవరైనా సంప్రదించారా లేదా వారికి సమాధానం తెలిపారా లేదా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొందరు అర్జీదారులు తమకు రాత పూర్వకంగా సమాధానం ఇవ్వలేదని తెలపడం జరిగింది. అంతేకాక సంబంధిత శాఖల అధికారులతో కూడా మాట్లాడగా వారు కూడా అర్జీదారులకు సమాధానం పంపలేదని, కలెక్టరేట్లో దరఖాస్తు ఇచ్చారు కాబట్టి వారు సమాధానం పంపుతారని తెలపడం జరిగింది. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఇకపై సంబంధిత శాఖ అధికారి అర్జీపై తీసుకున్న పరిష్కార వివరాలను ఆన్లైన్ అప్లోడ్ చేయడమే కాకుండా సంబంధిత అర్జీదారునికి కూడా రాత పూర్వకంగా సమాధానం తెలిపే విధంగా జిల్లా అధికారులందరూ వారి క్షేత్రస్థాయి అధికారులందరిని చైతన్య పరచాలన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ శ్రీదేవి, కలెక్టరేట్ గ్రీవెన్స్ పర్యవేక్షకులు బేగ్, కలెక్టరేట్ మీకోసం విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఫీజు చెల్లింపు

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామంలో తల్లితండ్రులను కోల్పోయిన మేకల శశి కిరణ్ మచిలీపట్నంలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. శశి కిరణ్ కి ఆర్థిక ఇబ్బందులు వలన చదువు కొనసాగించలేని పరిస్థితులు తెలుసుకున్న స్థానిక జనసేన పార్టీ నాయకులు ద్వారా మచిలీపట్నం చెందిన తోట మనోహర్ స్నేహితులు హ్యాపీ ఫీట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గుడిసేవ శ్రావణ్ గుడిసేవ హరీష్ ప్రసాద్ నాగేంద్ర షఫీ రాజా వంశీ శశి కిరణ్ విద్య కోసం రూ.45 వేలు ఆర్థిక సహాయంను మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి చేతులు మీదగా మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ ఫీట్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సభ్యులు, మోపిదేవి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పూషడపు రత్న గోపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు బాచు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పర్యావరణ హిత కార్యక్రమాలు నిర్వహించాలి : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా విస్తతంగా పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహించాలని అవనగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే కార్యాలయంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కార్యక్రమం సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సామాజిక సేవా కార్యక్రమాలు మొక్కలు నాటే కార్యక్రమాలు పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షులు సిద్దినేని అశోక్ నాయుడు పాల్గొన్నారు.

నేడు అవనిగడ్డకు కలెక్టర్

ప్రజాశక్తి-అవనిగడ్డ: కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ బుధవారం అవనిగడ్డ రెవిన్యూ భవనంలో జరిగే వికసిత్ భారత్ కార్యక్రమానికి రానున్నట్లు ఎంపీడీవో ఎం మరియాదేవి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఉదయం పది గంటలకు వికసిత్ భారత్ 2047 ప్రోగ్రామ్కు సంబంధించి అవనిగడ్డ నియోజకవర్గస్థాయి సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ ముఖ్యఅతిథిగా రానున్నట్లు చెప్పారు. వీరితో పాటు నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు హాజరవుతారని ఎంపిడివో తెలిపారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల మొదటి సంవత్సరం చదువుతున్న ఒటర్మీడియట్ విద్యార్థులకు మంగళవారం యూనిఫామ్స్ నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.దుగ్గిరాల శివరావు శ్యామలాంబ దంపతుల జ్ఞాపకార్థం ఆయన కుమారుడు దుగ్గిరాల ప్రభాకర్రావు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవికుమార్, ఉప సర్పంచ్ త్రిపురనేని సురేష్ కుమార్, చంద్రాల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు దుగ్గిరాల శేషు బాబు, ఎంఈఓ 1 జగన్మోహనరావు పాల్గొన్నారు.

కార్మికులకు బకాయిలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-పెదపారుపూడి: పాఠశాలల్లో పని చేస్తున్న పారిశుద్య కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని సిఐటియు మండల శాఖ కార్యదర్శి ఉప్పలపాటి అనూష మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ ఏడాది మార్చి నుండి ఇప్పటి వరకు జీతాలు అందలేదని, ప్రతి నెలా జీతాలు ఇచ్చే విధంగా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి శిరీష, ఎన్ నాగలక్ష్మి, కె మరియమ్మ, అంజలీదేవి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు : సిఐ

ప్రజాశక్తి-చల్లపల్లి: అవనిగడ్డ డిఎస్పి ఆదేశాల మేరకు చల్లపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.ఈశ్వర్ రావు, చల్లపల్లి సబ్ ఇన్స్పెక్టర్ పి.సుబ్రమణ్యం స్థానిక విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ బారిన పడకుండా సైబర్ మోసాలు, యాంటీ ర్యాగింగ్, సెల్ఫోన్ వాడకం, డ్రంక్ డ్రైవ్ మరియు డయల్ 112 పై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి సిఐ కె.ఈశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు సక్రమమైన నడవడిక కలిగి ఉండాలని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన విషయాలు పాటించాలని, ఎటువంటి చెడు నడత కలిగి ఉండకుండా డ్రగ్స్ మరియు గంజాయి మత్తుపదార్థాలు వంటి వాటికి బానిస కాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.

ఉయ్యూరులో...

గంజాయి రవాణా చేసేవారిని గంజాయి మత్తు పదార్థాలు సేవించే వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దుట్ట శివరామ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు: తెలిసీ తెలియని వయస్సులో మత్తుదార్థాలకు అలవాటుపడి ఉన్నతమైన భవిష్యత్తు, జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకోవద్దని ఉయ్యూరు రూరల్ ఎఎస్ఐ ఆర్.లక్ష్మణరాజు అన్నారు. ఆకునూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యం 0లో మంగళవారం మత్తు పదార్థాలు, సోషల్మీడియా దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ గోళి వసంతకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లక్ష్మణరాజు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు సరదాగా అలవాటుపడితే తరువాత వాటికి బానిసలుగా మారి ఆరోగ్యంతో పాటు జీవితం సర్వనాశనం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కో-ఆర్డినేటర్ కె.ప్రియాంక, జోనల్ కో-ఆర్డినేటర్లు ఎస్కె నజ్మా, ఎస్.జాక్రరాజు, సర్పంచ్ వసంతకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎన్.సలోమి, సంస్థ జోనల్ కో -ఆర్డినేటర్ జె.జ్యోతిచంద్రిక పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐల సహకారంతో గుడివాడ అభివృద్ధి : రాము

ప్రజాశక్తి-గుడివాడ: సార్వత్రిక ఎన్నికల్లో గుడివాడ ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన సందర్భంగా అమెరికాలోని అట్లాంటా నగరంలో మీట్ అండ్ గ్రీట్ పేరుతో, ఫ్రెండ్స్ ఆఫ్ రాము ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాము, సుఖద దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సభికులను

ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నమ్మకాన్ని నిలబెట్టేలా గుడివాడ ప్రజల ఆశీస్సులతో విజయం సాధించడం తనకు సంతోషంగా ఉందన్నారు. 20 ఏళ్ల పాటు వెనుకబడిన గుడివాడను అభివద్ధి చేయడం తన ఒక్కడి వల్ల అయ్యే పని కాదన్నారు. గుడివాడ అభివద్ధికి తాను చేస్తున్న కృషి, ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి తోడుగా భవిష్యత్తులో మీరందరూ సహకరించాలని ఎన్ఆర్ఐలకు రాము విజ్ఞప్తి చేశారు.

కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-పెదపారుపూడి: ఎస్సి రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదముద్ర వేయడం రాజ్యాంగ ప్రాతిపదికపై దేశంలోని ఆయా రాష్ట్రాలు ఎస్సి వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పునిచ్చిన సందర్భంగా కలవపాముల గ్రామంలోని బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలవపాముల సెంటర్లో కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు రావెళ్ల వరుణకుమార్, అరుంధతి బంధు సంక్షేమ సేవ మండలి రాష్ట్ర అధ్యక్షుడు పెదపూడి కాంతారావు, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నాయకులు కోట అంజయ్య, తిరువీధి పండు తదితరులు పాల్గొన్నారు.

బాలుర హాస్టల్‌కు ఆర్‌ఓ ప్లాంట్ బహూకరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం గాంధీనగర్‌లో ఉన్న హైని బాలుర హాస్టల్‌కు మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఈడేపల్లి కి చెందిన పోలగాని అశోక్ జన్మదిన సందర్భంగా ఆ కుటుంబ సభ్యుల సహకారంతో 20 వేల రూపాయల విలువ చేసే ఆర్వో వాటర్ ప్లాంట్‌ను వితరణగా వార్డెన్‌కు అందజేశారు. వసతి గృహంలో నివసించే బాలబాలికల ప్రగతే లక్ష్యంగా మైత్రి ఫౌండేషన్ ద్వారా గత రెండు సంవత్సరాలుగా వారి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్ తెలిపారు. హాస్టల్ వార్డెన్ మైత్రి ఫౌండేషన్ బందానికి మరియు దాత అశోక్ కి హాస్టల్ తరపున కతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కనకరాజు, రమాదేవి, నిరంజన్ రావు, పెద్ది రామకృష్ణ, శేషు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-చల్లపల్లి: ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారిని జి.సాయి సింధు హెచ్చరించారు. మండల పరిధిలోని కొత్త మాజేరు, చల్లపల్లి, పుటికట గ్రామాల్లో పర్యటించి ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వ పట్టికను పరిశీలించారు. ఈ పోస్ ద్వారా ఎరువుల అమ్మకాలు జరపాలని సూచించారు. యూరియా కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలిపారు. పంట నమోదుకు వచ్చే నెల 15 ఆఖరు తేదీ అని, రైతులు పంట నమోదు చేయించుకొని ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.

19వ డివిజన్‌లో స్వచ్ఛత కార్యక్రమం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ మరియు క్రీడలు భారత ప్రభుత్వం ఆదేశాలు మేరకు మచిలీపట్నం లోని స్థానిక కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో స్వచ్ఛత యాక్షన్ ప్లాన్ పురస్కరించుకొని ఒక రోజు సామూహిక పరిశుభ్రత కార్యక్రమంను లేడీ యాంప్టిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మరియు నోబుల్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మచిలీపట్నం రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించారు. రీజినల్ డైరెక్టర్ ఎన్ సంజయ్ కుమార్ మరియు కృష్ణా విశ్వ విద్యాలయం ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా.ఎం శ్రావణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలింటర్స్ చేస్తున్న ఈ స్వచ్ఛత కార్యక్రమం అందరికి ఆదర్శం కావాలి అన్నారు. స్వచ్ఛ మచిలీపట్నం కోసం కృషి చేయాలన్నారు. 19వ డివిజన్ కార్పొరేటర్ దేవరపల్లి అనిత మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలకు తమ సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నోబెల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్నెస్ట్ లేడీ యాంప్టిల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాథ్ బాబు, అధ్యాపకులు మున్వర్, సురేష్, మహేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు కొండపల్లి విద్యార్థులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాస రచనలో పోటీల్లో గెలుపొందిన కొండపల్లి మున్సి పాలిటీ పరిధిలోనీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్లస్ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇరువురు రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీకి ఎంపిక అయ్యారు. బండి యశస్విని, మిరియాల వెంకట మనస్విని ఇరువురు జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీకి అర్హత పొందారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి.పద్మలత, ఉపాధ్యాయులు అభినందించారు. ఎస్ఎం.సి.చైర్మన్ షేక్ బాజ్ బి విద్యార్థులను ప్రశంసించారు.

రఘునందన్‌కు జాతీయ సాహితీ పురస్కారం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు రచయితల సంఘం అధ్యక్షుడు, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి రేపాక రఘునందన్‌కు మరో జాతీయ పురస్కారం లభించింది. గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ హైదరాబాద్ వారు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు జయంతి సందర్భంగా ఈ జాతీయ పురస్కా రాన్ని నేడు విజయవాడ టాగూర్ గ్రంధాలయంలో అందుకోనున్నట్లు రఘునందన్ తెలిపారు. ఈఏడాది అనేక పత్రికల్లో కవితలు, కథలు, వ్యాసాలు రచించడమే కాక ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి అనేక ఉపన్యాసాలు, కథలు, కవితా పఠనం ద్వారా సుపరిచితుడై, జాతీయ ప్రతిజ్ఞ భారతదేశం నా మాతభూమి భారతీయులందరూ నా సహోదరులు రచయిత పైడి మర్రి వెంకట సుబ్బారావు జీవిత చరిత్రను తెలుగు భాషలోనే కాకుండా హిందీ భాషలో కూడా రచించి ఉత్తర భారతదేశ ప్రజలకు కూడా పైడిమర్రిని పరిచయం చేసి జాతీయ స్థాయిలో రఘునందన్ గుర్తింపు పొందారు.

దుర్గమ్మను దర్శించుకున్న నీతి ఆయోగ్ సిఇఒ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ అమ్మవారి దర్శనార్థం నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం మంగళవారం విచ్చేశారు. ఆలయ డెప్యూటీ ఈవో లీలా కుమార్ వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వీరు పంచహారతుల సేవలో పాల్గొన్నారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో మరియు అధికారులు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

కేసులు, జరిమానాలు నిలిపివేయాలి

నగర పోలీసు కమిషనర్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌కు సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నేతల వినతి

డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌కు, సిపికి వినతిపత్రం అందజేస్తున్న కాశీనాథ్, తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో తిరుగుతున్న ఆటో కార్మికులపై వేలాది రూపాయల జరిమానాలు విధించడంతో పాటు అడ్డగోలుగా కేసులు రాస్తూ, వారి జీవనోపాధిని దెబ్బతీసే చర్యలను నిలుపుదల చేయాలని, లేనట్లయితే వచ్చే నెల 1వ తేదీనుండి అన్ని సంఘాలను కలుపుకుని కార్యాచరణ ప్రకటించి, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నగర గౌరవాధ్యక్షులు దోనేపూడికాశీనాథ్, సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు హెచ్చరించారు. ఆటో కార్మికులపై విధిస్తున్న వేలాది రూపాయల జరిమానాలతో పాటు కేసులను నిలుపుదల చేయాలని కోరుతూ ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వి.రాజశేఖర్‌బాబు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డిటిసి) పురేంద్రకు ఆటో కార్మికులతో కలిసి నాయకులు మంగళవారం వేర్వేరుగా వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కాశీనాథ్, దుర్గారావు మాట్లాడుతూ విజయవాడ నగరంలో ఆటో కార్మికులపై కొద్ది రోజులుగా వేలాది రూపాయలు జరిమానాలు విధించడమే గాక, వివిధ రకాల కేసులు నమోదు చేస్తూ ఆటో కార్మికుల వృత్తిని అటు పోలీసులు, ఇటు ట్రాన్స్‌పోర్టు అధికారులు దెబ్బతీస్తున్నారని, ఇటువంటి చర్యలను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కో ఆటోకు అవుటాఫ్ అనే పేరుతో ఒక్కో ఆటోకు రూ.10వేల నుండి 15వేల వరకు జరిమానాలు విధిస్తున్నారని అన్నారు. రూర ల్ ఏరియా ఆటోలు నగరంలోకి వస్తున్నాయనే సాకుతో వాటిపై 'ఈ' చలానాల పేరిట సిగ్నల్ వ్యవస్థ వద్ద కేసులు రాస్తున్నారని అన్నారు. బస్టాండు, రైల్వే స్టేషన్ ప్రీపెయిడ్ బూత్‌ల వద్ద వ్రాసే కిరాయిలు పెంచాలని కోరారు.

పెనాల్టీలు, కేసులు నిలుపుదల చేస్తాం: నగర పోలీసు కమిషనర్

నాయకులు తెలిపిన అంశాలపై ఎన్‌టిఆర్ జిల్లాపోలీస్ కమీనర్ రాజశేఖర్‌బాబు, డిప్యూటి ట్రాన్స్‌పోర్టు కమీషనర్ పురేంద్ర మాట్లాడుతూ నాయకులు తెలిపిన అంశాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి నుంచి ఆటో కార్మికులపై కేసులు రాయడం, జరిమానాలు విధించడం నిలుపుదల చేయిస్తామని అధికారులు హామీనిచ్చారు. ఈ నెల 31వ తేదీలోపు ఇప్పటి వరకు నగరంలో తిరుగుతున్న ఆటోలకు సంబంధిత ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి ఆటో వివరాలు నమోదు చేసి, నెంబర్ కేటాయిస్తామని, 31 తరువాత నగరంలోకి ప్రవేశించే ఏ కొత్త అవుటాఫ్ ఆటోలను రానీయకుండా నిలుపుదల చేస్తామని హామీ ఇచ్చారు. సిగ్నల్ వ్యవస్థ వద్ద వస్తున్న కేసులు నిలుపుదల చేస్తామన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ ఏరియాల్లో ప్రీపెయిడ్ బూత్‌ల వద్ద రేట్లను సవరించి కొత్తరేట్ల అమలు జరిపిస్తామని అధికారులు హామీనిచ్చినట్లు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు బి.రూబెన్‌కుమార్, నాయకులు ఎం.హనుమంతరావు, ఎస్.కె.దుర్గావలి, డి.కోటయ్య, పి.తిరుపతయ్య, రాఘవ, నాయకులు పాల్గొన్నారు. నగర పోలీసు కమిషనర్ కార్యాలయం నుండి డి.టి.సి.కార్యాలయం వరకు ఆటో కార్మికులు పెద్ద ఎత్తున ప్రదర్శనగా తరలి వెళ్లారు.

స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డులు...

రాష్ట్రస్థాయిలో నున్న హైస్కూల్‌కు రెండో స్థానం

29న కలెక్టర్ సృజన చేతుల మీదగా అవార్డులు ప్రదానం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ రూరల్ మండలం నున్నలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు (క్రీడా ప్రతిభా అవార్డు) లభించింది. ఎన్‌టిఆర్ జిల్లాలో ప్రథమస్థానం సాధించిన నున్న హైస్కూల్, రాష్ట్రస్థాయి అవార్డుల్లో రెండో బహుమతిని సాధించింది. కాగా, కడప మున్సిపల్ హైస్కూల్ 1,040 పాయింట్లు సాఏధించడంతో, రాష్ట్రస్థాయి అవార్డుల్లో ప్రథమస్థానం సాధించగా, నున్న హైస్కూల్‌కు రెండోస్థానం లభించింది. రాష్ట్రంలో మొత్తం 130 పాఠశాలలు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డులకు ఎంపికైనట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతేడాది (2023-24 విద్యా సంవత్సరం) నిర్వహించిన స్కూల్ గేమ్స్‌లో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డులు లభించాయి. హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఏటా ఆగస్టు 29న నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవం రోజున ఈ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. నున్న హైస్కూల్ నుంచి మొత్తం 175 మంది విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచారు. ఫలితంగా పాఠశాలకు మొత్తం 1,008 పాయింట్లు లభించడంతో జిల్లాస్థాయిలో స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్‌ను కైవసం చేసుకుంది. నున్న హైస్కూల్ నుంచి మొత్తం 175 విద్యార్థులు క్రీడల్లో పాల్గొనగా, 11 మంది జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడం విశేషం. ఎన్‌టిఆర్ జిల్లా స్థాయిలో నున్న జడ్పీ హైస్కూల్ ప్రథమస్థానం సాధించగా, పటమట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెండోస్థానంలో, దుర్గాపురంలోని ఎస్‌టీవీఆర్ మున్సిపల్ హైస్కూల్, కొత్తపేటలోని ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ నాలుగో స్థానంలో, విజయవాడ రూరల్ మండలం నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐదో స్థానంలో నిలిచాయి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన, జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు ఈ నెల 29న విజయవాడలో జరగనున్న జాతీయ క్రీడా దినోత్సవం రోజున అవార్డులను ప్రధానం చేయనున్నారు. నున్న హైస్కూల్‌కు రాష్ట్రస్థాయిలో రెండోస్థానం, జిల్లాస్థాయిలో ప్రథమస్థానం లభించడంపై హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అవార్డులు లభించడంలో కీలకంగా వ్యవహరించిన ఫిజికల్ డైరెక్టర్లు టి.విజయ వర్మ, టి.శ్రీలతను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

దేశాభివృద్ధిలో సిఎల పాత్ర కీలకం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : దేశ ఆర్థిక వ్యవస్థలో ఛార్టెడ్ అకౌంటెంట్ల పాత్ర కీలకమని, ఆంధ్ర రాష్ట్రం అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పేరుతో ఐసిఎఐ ఇనిస్టిట్యూట్ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సిఎ రంజీత్ కుమార్ అగర్వాల్ అన్నారు. ఐసిఎఐ విజయవాడ బ్రాంచి ఆధ్వర్యంలో రామ్నగర్ సిపిఐ స్టడీ సర్కిల్ ప్రారంభోత్సవం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రంజీత్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ఐసిఎఐ అనేది ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద అకౌంటింగ్ ప్రొఫెషనల్ బాడీగా ఉందని తెలిపారు. 1949లో ఐసిఎఐ సంస్థ ప్రారంభమైందని ప్రస్తుతం 75 సంవత్సరాల వేడుకలను జరుపుకుంటుందని అన్నారు. 1600 మంది సభ్యుల నుండి నేడుదేశవ్యాప్తంగా 4లక్షలమందికి పైగా సభ్యులు ఉన్నారని తెలిపారు. 9.5 లక్షల మంది విద్యార్థులు ప్రస్తుతం సిఎ కోర్సు చదువుతున్నారని అన్నారు. దేశ వ్యాప్తంగా 178 బ్రాంచీలు, ఐదు రీజనల్ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. దేశంలోనే ఐసిఎఐ విజయవాడ బ్రాంచికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. ఐసిఎఐ సంస్థకు అనుబంధంగా దేశవ్యాప్తంగా 350 స్టడీ సర్కిల్స్ ఉన్నాయని, విజయవాడలో నూతనంగా స్టడీసర్కిల్ ప్రారంభించినట్లు తెలిపారు. ఇతరదేశాలలో కూడా 50శాఖలు ఉన్నాయని తెలిపారు. వీటి ద్వారా 42వేల మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఎఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు ముప్పాల శ్రీధర్, ప్రసన్నకుమార్ రామానగర్ స్టడీ సర్కిల్ కన్వీనర్ సిహెచ్.అమరుధీర్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ అడివి శివ ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య రామ్మోహనరావు

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులు తమలోని ప్రతిభకు పదును పెట్టి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎపి ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.రామ్మోహనరావు అన్నారు. కాకపర్తి భావనారాయణ కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సాధించిన విజయాలను తెలిపే నమూనాలు, పలు అంశాలతో కూడిన ప్రదర్శనను 'కాస్మోకృయిజ్' పేరుతో నిర్వహించింది. ఇస్రో నుంచి వచ్చిన వాహనంతో పాటు ఆ సంస్థ బందం సహకారంతో రెండు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శన ఆ కళాశాల ప్రాంగణంలో మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు ఆచార్య కె.రామ్మోహనరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రదర్శనను ప్రారంభించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) పంపిన తొలి ఉపగ్రహం ఆర్యభట్ట నుంచి ఇటీవల పంపిన చంద్రాయన్-3 వరకూ అద్భుతమైన విజయాలను సాధించిందన్నారు. ప్రపంచంలోనే తక్కువ ఖర్చుతో నాణ్యతతో కూడిన విస్తృత ప్రయోజనాలను సాధించే ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపిన ఘనత ఇస్రోకు ఉందన్నారు. కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ జిల్లాలోని వంద వరకూ పాఠశాలల నుంచి విద్యార్థులను ఆహ్వానించామని, విద్యార్థులు జీవితంలో అద్భుతమైన విజయాలను అందుకోవటానికి ఈ కార్యక్రమాలు అండగా ఉంటాయని అన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అధ్యక్షత వహించారు. ఇస్రో బృందం ఎం.అనీల్, ఎం.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, ఎస్.కిషోర్‌బాబు కళాశాల పాలకవర్గ కోశాధికారి ఎం.హరగోపాల్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ, పిఎల్.రమేష్, ఫిజిక్స్ విభాగాధిపతి ఆర్ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.